
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16 ఖమ్మం

బుధవారం 16 ఆగస్టు 2017



పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న మంత్రి తుమ్మల

అభివృద్ధి, సంక్షేమంలో జిల్లా అగ్రగామి

- మహనీయుల త్యాగాల స్ఫూర్తిగా మరింత ముందుకు...
- వ్యవసాయానికి 24గంటల విద్యుత్తు..
- ఉగాది నాటికి ఇంటింటికి తాగునీరు
- 'సీతారామ'తో జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి తుమ్మల
- పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ
- అలరించిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు

11

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా అగ్రగామిగా నిలుస్తోందని ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో మహనీయుల త్యాగాలు స్ఫూర్తిగా అభివృద్ధిలో మరింత ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. 71వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంత్రి తుమ్మల జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వాటి ప్రగతిని వివరించారు. సీతారామ ప్రాజెక్టుద్వారా జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. ఉగాది నాటికి ఇంటింటికి తాగునీరందిస్తామన్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, శకటాలు ఆకట్టుకున్నాయి. ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటున్న తుమ్మల హెలీకాప్టర్‌లో విచ్చేసి స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. ఇక జిల్లా వ్యాప్తంగా పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

-ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం



ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల

చిత్రాలు సెంటర్‌స్ప్రెడ్‌లో...

మందు.. జెండావందనం బందు!

- మద్యం తాగి.. ఆపై స్వాతంత్ర్య దినం మరచి..
- అచుతాపురం అటవీరేంజర్ నిర్వాకం
- జెండా ఎగరేయ కుండానే ఇంటికి..

6

ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

- అన్ని రంగాల్లో భద్రాద్రిని అగ్రస్థానంలో నిలుపుతాం
- 'కాకతీయ'తో 13 వేల ఎకరాలకు సాగునీరు
- యుద్ధప్రాతిపదికన 'డబుల్' నిర్మాణాలు
- కొత్తగూడెం ప్రగతి మైదానం స్వాతంత్ర్య వేడుకల్లో ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు

11



ప్రసంగిస్తున్న మంత్రి పద్మారావు



ముందస్తు.. జమిలి

- ముందుగానే మోగనున్న ఎన్నికల నగారా..?
- పార్టీలు, నేతల్లో ఆందోళన
- సిద్ధమవుతున్న ప్రచారాస్త్రాలు, కార్యాచరణ
- మారనున్న సమీకరణాలు!

3



ఖమ్మం పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల, చిత్రంలో కలెక్టర్, సీపీ



ఎంపీ కవిత, తదితరులు



గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్



జెండా ఊంచా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

మినీ లోకం



ఇదేదో ముందే చెప్పింటే రాజీనామా చేసేవాణ్నే కాదు మేడమ్...!

ముందస్తు.. జమిలి..



● ముందుగానే మోగనున్న ఎన్నికల నగారా..? ● పార్టీలు, నేతల్లో ఆందోళన

● సిద్ధమవుతున్న ప్రచారాస్త్రాలు, కార్యాచరణ ● మారనున్న సమీకరణాలు !

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

ఇంకా ఎన్నికల గడువు రెండేళ్లు ఉందిలే అని తీరిగ్గా ఉన్న జిల్లాలోని నేతలకు, పార్టీలకు ఇప్పుడు ముందస్తు ఎన్నికల భయం పట్టుకుంది. ముందస్తు ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారంతో సిట్టింగ్ ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నేతల్లో ఆందోళన మొదలైంది. వాస్తవానికి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు ఇంకారెండేళ్ల గడువు ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే ఏడాదిలో జరగనున్న మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మిజోరాం అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన ఉన్నట్టు ప్రచారం ఊపందుకుంది. ఒకవేళ లోక్‌సభ ఎన్నికలు ముందువస్తే ఏడాదికి ముందే జిల్లాలో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు తమ పదవులను వదులుకోవాల్సి వస్తుంది. మళ్లీ బరిలోకిదిగి విజయం సాధిస్తేనే ఎంపీ పదవులు దక్కే అవకాశం ఉంటుంది. అసెంబ్లీ, లోక్‌సభ వేర్వేరుగా ఉంటే ఎన్నికల ప్రచారపర్వం భారమంతా వారిపైనే పడే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలు వస్తే అసెంబ్లీ అభ్యర్థులు కూడా ఎంపీల గెలుపునకు కృషి చేసే పరిస్థితి నెలకొంటుంది. ఒక వేళ అదే జరిగితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10అసెంబ్లీ నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లు కూడా ఏడాదికి ముందే ఎమ్మెల్యే పదవీకాలాన్ని పూర్తిచేసుకోవాల్సి ఉంటుంది. ఐదేళ్ల కాలం ఉండాల్సిన ప్రజా ప్రతినిధులకు ముందస్తు ఎన్నికల గండం ఎదురయ్యే అవకాశాలున్నాయి. ముందుగానే ఎన్నికలువస్తే గెలుపు, ఓటములు ఎలా ఉంటాయోనన్న ఆందోళన ఇటు సిట్టింగ్ నేతల్లోనూ, ఎన్నికలకు సన్నద్ధమవుతున్న పార్టీల అభ్యర్థుల్లోనూ కనిపిస్తోంది. ముందస్తు ఎన్నికల సంకేతాలతో అధికార, విపక్షపార్టీలు తమ రాజకీయ కార్యకలాపాలను, సిట్టింగ్ ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంది. ముందస్తుగా లోక్‌సభ ఎన్నికలు జరిపితే ఏడాది ముందే ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు పదవీకాలం ముగుస్తుంది. వీరిద్దరూ మొదటిసారి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. జమిలి ఎన్నికలు వస్తాయన్న సంకేతాల నేపథ్యంలో వచ్చే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల పోటీచేయాలన్న ఆసక్తిఉన్న ఆయా పార్టీల ఆశావహులు జిల్లాలో ఇక కార్యకలాపాలను మరింత వేగంచేసే అవకాశం ఉంది.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తాం

పెన్షనర్ల భవనం ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల

ఖమ్మం మయూరిసెంటర్: జిల్లాలో ఉన్న పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెన్షనర్లకు హామీనిచ్చారు. మంగళవారం ఖమ్మం నగరంలో నెహ్రూనగర్‌లో నూతనంగా నిర్మించిన పెన్షనర్ల భవనాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తుందని, పెన్షనర్ల పెండింగ్ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం గౌరవఅధ్యక్షుడు లిప్టదాత ఎర్నేని రామారావు, కల్యాణం కృష్ణయ్య, నగర మేయర్ పాపాలాల్, కేవీ రత్నం, సయ్యద్‌పాషా పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

స్వాతంత్ర్య వేడుకలో వీఆర్వో అతి..

నిబంధనలుమీరి జెండాను ఆవిష్కరించాడని సర్పంచ్ ఫిర్యాదు

తిరుమలాయపాలెం: ప్రజాప్రతినిధులు ఎగురవేయాల్సిన జాతీయ జెండాను వీఆర్వో అతిప్రవర్తనతో జాతీయ జెండాను ఎగురవేసి అందరిని విస్మయానికి గురిచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున గిరిజన ప్రజాప్రతినిధికి తీవ్ర అవమానం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దమ్మాయిగూడెం గ్రామపంచాయతీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించేందుకు తగుఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండాను స్థానిక ప్రజాప్రతినిధులు ఎగురవేయాల్సి ఉంటుంది. అందుకు విరుద్ధంగా సర్పంచ్ దేవళ్ల జ్యోతిని కాదని వీఆర్వో సత్యనారాయణ జాతీయ జెండా ఎగురవేశారు. తనను వీఆర్వో అవమానించారని అతడిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లోనూ, తహసీల్దార్‌కు ఫిర్యాదుచేశారు.



జెండాను ఆవిష్కరిస్తున్న వీఆర్వో

కల్చరల్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ డైరెక్టర్‌గా రాజారావు



అవార్డు అందుకుంటున్నరాజారావు

ఖమ్మం సాంస్కృతికం: ఖమ్మానికి చెందిన పగిడిపల్లి రాజారావు కల్చరల్ బుక్ ఆఫ్ఇండియా రికార్డ్స్, డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈనెల13న బెంగుళూరులో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హ్యూమానిటీ, హెల్త్‌సైన్స్ పీస్ (యూఎస్‌ఏ) ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో రాజారావు ఈ నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా రాజారావును పలువురు అభినందించారు.

రాష్ట్రంలో జాగృతిసేవలు మరింత విస్తృతం

● ఎన్ఆర్ఐ జాగృతి స్టేట్ అడ్వయిజర్ బిందులత

రఘునాథపాలెం: ఎన్ఆర్ఐల సహకారంతో రాష్ట్రంలో జాగృతి సేవలు విస్తృతం చేయనున్నట్టు ఎన్ఆర్ఐ జాగృతి స్టేట్ అడ్వయిజర్ చేవెళ్ల బిందులత అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మండలంలోని మైనార్టీ ఆశ్రమ పాఠశాలలోని బాలికలకు మంచి నీటి బాటిల్స్‌ను అందజేశారు. వివిధ జిల్లాల్లో పర్యటించి ప్రభుత్వ విద్యలో సమస్యలు, ఇతర ప్రజాసమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా మండలంలోని మంచుకొండ పాఠశాలకు ఫర్నీచర్ అందించనున్నట్టు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయానికి కూడా ఫీచర్ అందిస్తామన్నారు. ఖమ్మంలో ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపించి సామాన్యులకు సైతం కార్పొరేట్ విద్యను అందిస్తామన్నారు. 100 మంది ఎన్ఆర్ఐలతో కలిసి ఖమ్మంలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిసారించనున్నట్టు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జాగృతి జిల్లా అధికార ప్రతినిధి బానోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ జాగృతి రాష్ట్ర సలహాదారు బిందులత, జిల్లా ప్రతినిధి రాంబాబు

ఘనంగా సండ్ర జన్మదిన వేడుకలు

ఖమ్మం మామిళ్లగూడెం: టీడీపీ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను మంగళవారం ఖమ్మంలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాపార్టీ అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంచారు. తిరుమలలో ఉన్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన ఆయురారోగ్యాలతో మరింత వృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, గొల్లపూడి హరి కృష్ణ, తోటకూరి శివయ్య, ఏలూరి శ్రీనివాసరావు, రాయపూడి జైకర్, మందపాటి వెంకటేశ్వర్లు, మందడపు భాస్కర్‌రావు తాళ్లూరి జీవన్‌కుమార్ చిరుమామిళ్ల నాగేశ్వరరావు, బండి రాంబాబు, కోలేటి రాధాకృష్ణ పాల్గొన్నారు.



పార్టీ జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

బయ్యన్నగూడెం దేవాలయంలో మనగుడి కార్యక్రమం

పెనుబల్లి: మండల పరిధిలోని బయ్యన్నగూడెం గ్రామంలోని శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో టీటీడీ జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మనగుడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి చల్లా శ్రీనివాసరెడ్డి రక్షా బంధనాలు, పూజా సామగ్రిని స్వామివారికి సమర్పించి అర్చకులు రంగాచార్యులు భక్తులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ బొంతు శ్రీనివాసరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిరంగా పండుగ



సెంచరీ పాఠశాలలో జాతీయ నేతల వేషాధారణలో చిన్నారులు



తల్లాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రవి



గిరిజనులకు దుస్తుల పంపిణీ చేస్తున్న కనకదుర్గ



తల్లాడలో ప్రతిజ్ఞచేస్తున్న దృశ్యం

సత్తుపల్లి రూరల్: 71వ స్వాతంత్ర్య వేడుకలను సత్తుపల్లి నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.

సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దొడ్డే పుల్లయ్య, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జేష్ఠ అప్పారావు, నగరపంచాయతీ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతిగోపాలరావు, పోలీస్‌స్టేషన్‌లో కల్లూరు ఏసీపీ, సత్తుపల్లి పట్టణ సీఐ వెంకటనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, జేవీఆర్ ఓసీలో మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో డైరక్టర్ చలసాని హరీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హరికృష్ణ, టీఎస్ఆర్టీసీ డిపోలో మేనేజర్ జువ్వాది వెంకటేశ్వరబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.

15వ బెటాలియన్‌లో కమాండెంట్ బి.రాంప్రకాష్, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వేంసూరులో: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పెనుబల్లిలో: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పెనుబల్లిలో మంగళవారం పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టి.శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ చీకటి బేబీశకుంతల, ఎమ్మార్పీ భవనం ఎదుట ఎంఈవో కె.ప్రభుదాస్, పెనుబల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచి బానోత్ కృష్ణవేణి తదితరులు జాతీయ జెండా ఎగురవేశారు. పలు పార్టీల ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల్లో నాయకులు జాతీయ జెండాలు ఎగురవేశారు.

కల్లూరులో: కల్లూరు మండలంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో కుముదినిసింగ్, తహసీల్దార్ కార్యాలయంలో డి.నాగుబాయి, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వలసాల జయలక్ష్మి, ఎన్నెస్పీ డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయంలో నరసింహారావు, రాంప్రసాద్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అస్రాఅంజుమ్, గురుకుల విద్యాలయంలో శ్రీలత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పవన్‌కుమార్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి భరోతు సుజాత, పశువైద్యశాలలో డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, మండల విద్యాశాఖ కార్యాలయంలో కె.రంగారావు, ప్రభుత్వజూనియర్ కళాశాలలో డాక్టర్ కె.శ్రీనివాసరావు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి మాధవి, కాకతీయ షుగర్స్‌లో జీఎం ఇటికన్ అలాగే పలు ప్రైవేటు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ఎస్కే జానీమియా, వైస్‌ఛైర్మన్ పసుమర్తి చంద్రరావు, పాఠశాల హెచ్ఎం అబ్బాస్ హసన్, పరిపాలనాధికారి జక్కంపూడి రమాదేవి, కోశాధికారి విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లాడలో: తల్లాడ మండలంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ మండల కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి, తల్లాడ రింగ్‌రోడ్డు సెంటర్లో, మల్లవరం రాజీవ్‌గాంధీ విగ్రహాలవద్ద జాతీయ పతాకాన్ని మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జి.శిరీష, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మేడా ప్రసాద్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆయాశాఖల అధికారులు ఆవిష్కరించారు. మండల పరిధిలోని బస్వాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఎవరూ లేకపోవడంతో అక్కడ జాతీయ పతాకాన్ని విద్యావలంటీర్ కటికి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

గిరిజన నివాస ప్రాంతంలో ముువ్వన్నెల రెపరెపలు

తల్లాడ/ఏన్కూరు: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71ఏళ్లు అవుతున్నప్పటికీ మువ్వన్నెల జెండాను గిరిజనులు చూసిఉండలేదు. మొదటిసారిగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నంబూరి కనకదుర్గ చొరవతో గిరిజనులు జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. తల్లాడ మండలం గోపాలపేట, ఏన్కూరు మండలం మేడేపల్లికి సరిహద్దునవున్న అటవీ ప్రాంతంలో కొన్నేళ్లుగా వలసవచ్చిన గొత్తికోయలు నివాసముంటున్నారు. వారు నివాసముండే ప్రాంతానికి కనీసం విద్యుత్ సౌకర్యం, రహదారి, పాఠశాల వంటి మౌలిక సౌకర్యాలు లేని పరిస్థితి. ఈ దశలో దుర్భర జీవితం గడుపుతున్న గొత్తికోయల దీనస్థితిని గురించి అన్నారుగూడెం అంగన్‌వాడీ కార్యకర్త సైదమ్మ కనకదుర్గ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మానవతాదృక్పథంతో స్పందించిన కనకదుర్గ సోమవారం గిరిజన నివాస ప్రాంతాన్ని సందర్శించి చలించిపోయారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని స్వాతంత్ర్యదినోత్సవం అంటే ఏమిటో తెలియని అమాయక గిరిజనుల నివాస ప్రాంతంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజన మహిళలకు చీరెలు, బాలబాలికలకు దుస్తులు, క్వింటా బియ్యం పంపిణీ చేశారు. గిరిజనులకు అవసరమైన మౌలిక సౌకర్యాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం తనవంతు కృషిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు.



తహసీల్దార్ కార్యాలయంలో పతాకం ఆవిష్కరణ



మదర్ థెరిస్సా కళశాలలో జెండా ఎగురవేస్తూ..





తల్లాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, బస్వాపురంలో జెండా ఆవిష్కరణ..













15వ బెటాలియన్‌లో, సత్తుపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న కమాండెంట్ రాంప్రకాష్, ఏసీపీ బల్లా రాజేష్, వేంసూరు, కల్లూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో, సంబాని పతాకానికి సెల్యూట్,

విద్యార్థులకు దోమతెరల పంపిణీ



దోమతెరలు పంపిణీ చేస్తున్న సంబాని

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి మండలం రేజర్ల ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ మంగళవారం దోమతెరలను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని, కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈసందర్భంగా పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు దోమతెరలను అందించారు. బీఎంఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థి సహాయ నిధికి అందించిన రూ.5వేలను పాఠశాల హెచ్ఎం వెంకటాచార్యులకు అందజేశారు. ఈకార్యాక్రమంలో సర్పంచి మూకర ఉమారాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్ వేక్సిన్‌పై అవగాహన

పెనుబల్లి: మండలపరిధిలోని అడవి మల్లేల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అధికారులు సిబ్బంది మంగళవారం లంకాసాగర్‌లోని స్థానిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా లంకాసాగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, పీహెచ్‌సీ సిబ్బంది గ్రామంలో ప్రదర్శన నిర్వహించి మీజిల్స్, రూబెల్లా వేక్సిన్‌పై పీహెచ్‌సీ వైద్యాధికారి శాంతారాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

దోసపాటి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు

కల్లూరు: కల్లూరులో ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రతినిధి దోసపాటి మంగతాయారు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సమాచారం అందుకొన్న మాజీమంత్రి, కాంగ్రెస్ నాయకుడు సంభాని చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మంగతాయారు భర్త దోసపాటి భాస్కర్‌రావు, వారి కుమారుడైన డాక్టర్ దోసపాటి కార్తీక్‌ను ఓదార్చారు. మంగతాయారు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నంబునూరి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రాసాద్, దోసపాటి సోదరులు కృష్ణార్జునరావు, శ్రీనివాసరావు, లక్ష్య ఇంజనీరింగ్ కళశాల అధినేత గుర్రం తిరుమలరావు, వెంకటటేశ్వరరావు, టీఆర్ఎస్ నాయకులు లక్కినేని కృష్ణ, మాజీ ఎంపీపీ అత్తునూరి రంగారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో ఓడీఎఫ్‌గా నిలిచిన చెన్నూరు గ్రామం

● కలెక్టర్ ప్రశంసలు

కల్లూరు: కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామం స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత గ్రామంగా ఈఏడాది ఎంపికైంది. ఈసందర్భంగా ఆగ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా పక్షం రోజుల్లోనే 200 కుటుంబాలకు చెందిన నిరుపేదలు ఏకకాలంలో ముందుకు వచ్చి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొన్నారు. ఇందుకుగాను ఉపాధి హామీ పథకంద్వారా ఒక్కొక్క లబ్ధిదారుడికి రూ.12 వేలు ఆర్థిక సహాయంగా అందించారు. సర్పంచి పాలెపు లక్ష్మీకాంతమ్మ, గౌరవసలహాదారుడైన పాలెపు రామారావు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీటీసీలు చూపిన చొరవ, కృషిఫలితంగా లబ్ధిదారులు మంజూరైన మరుగుదొడ్లను నిర్మించుకొన్నారు. వీటి నిర్మాణానికిగాను అవసరమైన నిర్మాణ సామగ్రిని కూడా పంచాయతీ తరపున సకాలంలో అందించారు. అంతకుముందు మొదటి విడతగా 200 మరుగుదొడ్లు నిర్మించుకొన్నారు. గ్రామంలో మొత్తం 800 కుటుంబాలకుపైగా ఉండగా అందరూ మరుగుదొడ్లను నిర్మించుకున్నారు. కలెక్టర్ లోకేష్‌కుమార్ ఆదేశాలమే రకు మండల పరిషత్ అధికారి బి.శివకుమారి, ఈవోఆర్డీ గోపాలరావు, ఐకేసీ ఏపీఎం బి.కల్పన, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణతో ఆగ్రామంలో సంపూర్ణంగా మరుగుదొడ్ల నిర్మాణానికి లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ తమవంతు కృషిచేశారు. జిల్లాస్థాయిలోనే కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామాన్ని సంపూర్ణ బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దుకొని అగ్రస్థానంలో నిలిచింది. కలెక్టర్ లోకేష్ కుమార్ మరుగుదొడ్ల నిర్మాణల క్ష్యాన్ని అందుకొన్నందుకుగాను పాలక వర్గాన్ని అభినందించినట్టు తెలిసింది. మండలం లో యజ్ఞనారాయణపురం, కొర్లగూడెం, ముగ్గువెంకటాపురం, పాయకూరు, పోచారం, గ్రామపంచాయతీల్లో స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు నిర్మించి ఆగ్రామాలను కూడా ఓడీఎఫ్ గ్రామాలుగా మార్చాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు.



గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లు



చెన్నూరు పంచాయతీ కార్యాలయం

అంతరించిపోతున్న ప్రాచీన కళలను ప్రోత్సహించాలి

వైరా: అంతరించిపోతున్న ప్రాచీన కళలు, సంస్కృతి, సంప్రదాయాలను ముందుతరాల వారికి చాటేలా ప్రతిఒక్కరూ కృషిచేయాలని వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ పేర్కొన్నారు. నృత్యకళాభారతి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వైరాలోని కోదండరామాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు, బాలల సంబరాలు, ఫ్యాన్సీడ్రస్, డ్యాన్స్, భక్తిపాటల నృత్యాలంజలి కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత డాక్టర్ బి.మదన్‌లాల్, నాట్యాచార్య ఎం.శాంతిమోహన్, బాలనర్తకి భవితశ్రీ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. చెరుకుమల్లి వెంకటేశ్వరరావు గీతసారాంశప్రభోద పఠనం చేశారు. అనంతరం విజేతలైన బాలలకు ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీవీ.నటరాజ్, చెరుకుమల్లి వెంకటేశ్వరరావు, హైమావతిప్రసాద్, కేతముక్కల అనురుద్‌శర్మ, వైరా వర్తకసంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.



చిన్నారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

వైరాలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ ముగ్గురు వికలాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో వైరా సర్పంచ్ బాణోతు వాలి, వైస్‌ఎంపీపీ తన్నీరు జ్యోతి, నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, తన్నీరు నాగేశ్వరరావు, ఇరుపార్శ్వపు భాస్కర్‌రావు, కస్తాల నాగకోటేశ్వరరావు, బాణోతు కృష్ణ, మాదినేని ప్రసాద్, మాదినేని సునీత పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదినాన్ని మంగళవారం సత్తుపల్లి పట్టణంతోపాటు, మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో టీడీపీ నాయకులు, సండ్ర అభిమానులు జన్మదిన కేక్‌ను కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ కార్యాక్రమంలో టీడీపీ నాయకులు కూసంపూడి రామారావు, దొడ్డా శంకర్‌రావు, కూసంపూడి మహేష్, అద్దంకి అనిల్ కుమార్, కంభంపాటి మల్లికార్జున్‌రావు, తడికమళ్ల ప్రకాశ్‌రావు, వల్లభనేని పవన్, ఎస్‌కే చాంద్‌పాషా, జాన్‌బీ, సురేష్ పాల్గొన్నారు.

వేంసూరులో: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను మంగళవారం మర్లపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మిరియాల ప్రసాద్ ఆధ్వర్యంలో మర్లపాడు ఎంపీటీసీ సభ్యురాలు మందపాటి వెంకాయమ్మ కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాయల సత్యనారాయణ, నాయుడు వెంకటేశ్వరావు, మందపాటి బాబురెడ్డి, ఉప్పలపాటి సుబ్బారావు, దొడ్డా గణపతి రెడ్డి, పుచ్చకాయల శంకర్‌రెడ్డి, యర్రా సురేష్, కిన్నెర రాము, సిహెచ్ సత్యనారాయణ, మోహన్‌రావు, కుకులకుంట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కల్లూరులో: కల్లూరులో టీడీపీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈసందర్భంగా మెయిన్ సెంటర్‌లో అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి రాధయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు కాటమనేని వెంకటేశ్వరరావు, పట్టణ కమిటీ అధ్యక్షుడు బోబోలు లక్ష్మణ్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లాడలో: మండలకేంద్రమైన తల్లాడలో మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ పట్టణ అధ్యక్షుడు దగ్గుల శ్రీనివాసరెడ్డి గృహంలో జరిగిన జన్మదిన వేడుకల్లో టీడీపీ మండలకమిటీ అధ్యక్షుడు దూపాటి భద్రరాజు కట్‌చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండలకార్యదర్శి కేతినేని చలపతిరావు, తల్లాడ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుండ్ల నాగయ్య, మండల నాయకులు కుచిపూడి వెంకటేశ్వరరావు, రేగళ్ల సత్యం, ఎక్కిరాల సుదర్శన్, బోనాటి కృష్ణమ్మ, కాంపాటి జమలయ్య, శీలం ముత్తారెడ్డి, నారపోగు ప్రసాద్, సంపటం ప్రసాద్, శీలం శ్రీనివాసరెడ్డి, తాళ్లూరి నర్సింహారావు, ఆదూరి శ్రీను, దిరిశాల చిన్ననర్సింహారావు, ఎండీ.బాబు, నరేష్‌రాజు పాల్గొన్నారు.



సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



తల్లాడలో సండ్ర జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

బోనకల్లు: యాదవసంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం రాష్ట్ర నాయకులు కూరాకుల నాగభూషణం, సర్పంచ్ చావా వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బానోతు కొండలతోపాటు మరికొంతమంది ప్రజాప్రతినిధులు కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

కుప్పెనకుంట్ల ఉన్నత పాఠశాలకు తాగునీటి ప్లాంట్ వితరణ

పెనుబల్లి: కుప్పెనకుంట్ల ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఆర్వో ప్లాంట్‌కు పలువురు దాతలు విరాళాలు ఇవ్వగా మంగళవారం సర్పంచి శీలం కృష్ణవేణి ప్లాంట్‌ను ప్రారంభించారు. కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన శీలం సత్యనారాయణ రెడ్డి, పల్లపురెడ్డి రామకృష్ణారెడ్డి, అడుపులపాటి వసంతకుమార్ ఇచ్చిన రూ.30,000 వేల విరాళంతో పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి, ఎంపీటీసీ సభ్యురాలు బండారుపల్లి వినోద్‌కుమారి, విద్యాకమిటీ ఛైర్మన్ తెనాలి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.నాగమల్లేశ్వరరావు, శీలం వెంకటేశ్వరెడ్డి, కె.భద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో పోటాపోటీ సందర్శనలు

బోనకల్: బోనకల్ మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల రాజకీయ నాయకుల పోటాపోటీ సందర్శనలకు వేదికగా మారింది. ఒకేరోజు మూడు పార్టీల నాయకులు పాఠశాలను సందర్శించడం విస్మయానికి గురిచేసిందని పలువురు చర్చించుకు ంటున్నారు. పాఠశాలను ఉదయం టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బందం శ్రీను, ఎస్ఎంసీ ఛైర్మన్ వల్లంకొండ శ్రీను, ప్రదీప్, సత్యనారాయణ,బాబు,బ్రహ్మయ్య,మురళి,నాగేశ్వరావులు సందర్శించి వసతులను పరిశీలించారు. మౌలిక వసతుల కల్పన ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఇందులో ప్రిన్సిపాల్ తప్పేమీ లేదని వారు తెలిపారు. తరువాత బీజేపీ నాయకులు గల్లా సత్యనారాయణ, గుగులోతు నాగేశ్వరావు, బాలకృష్ణ,మురళి,నాగేశ్వరావులతో పాటు మరి కొంతమంది పాఠశాలకు వచ్చి వసతులను పరిశీలించారు. విద్యార్థులు సౌకర్యాలు లేక ఇబ్బందిపడుతున్నారని ఆందోళన నిర్వహించారు.

సత్తుపల్లి భవన యజమానుల్లో హైవే ఆందోళన

● మంత్రి తుమ్మలను కలిసిన యజమానులు ● హైవే అధికారులతో మాట్లాడతానని హామీ

సత్తుపల్లి: ఖమ్మం-అశ్వారావుపేట జాతీయ రహదారి నిర్మాణ ప్రతిపాదనలు సత్తుపల్లి పట్టణ ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఖమ్మం-అశ్వారావుపేట జాతీయ రహదారిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో కేంద్రప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుతం సర్వే పనులు వేగంగా జరుగుతున్నాయి ఈక్రమంలో సత్తుపల్లి పట్టణంలోని ప్రస్తుత రాష్ట్రీయ రహదారిని జాతీయ రహదారిగా మార్చి నిర్మిస్తే పట్టణంలోని భవనాలు చాలావరకు తొలగించాల్సిన పరిస్థితి ఉంది. ప్రస్తుతం పట్టణంలో ప్రధాన రహదారి వంద అడుగుల వెడల్పుతో ఉంది. జాతీయ రహదారి పట్టణంలో నుంచి నిర్మిస్తే ప్రస్తుతం ఉన్న 100 అడుతుల రోడ్డును 200 అడుగుల మేరకు విస్తరించాల్సిన పరిస్థితి ఉంది. దీంతో రోడ్డుకు ఇరువైపు 50 అడుగుల చొప్పున వెడల్పు చేసి భవనాలను తొలగించాల్సి ఉంటుంది. దీంతో ప్రధాన రహదారి పక్కన ఉన్న భవనాల యజమానుల్లో ఆందోళన ప్రారంభమైంది.

మంత్రి తుమ్మలను కలసిన భవన యజమానులు

జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సత్తుపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మించాలని భవన యజమానులు రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. ఈమేరకు ఖమ్మంలో మంగళవారం మంత్రి తుమ్మలను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఖమ్మం వచ్చిన మంత్రి తుమ్మల సత్తుపల్లి నుంచి భవనాల యజమానులు వచ్చారనే విషయం తెలిసి వారిని కలుసుకునేందుకు ఎన్నెస్పీ గెస్ట్‌హౌస్‌కు వచ్చారు. ఈసందర్భంగా వారు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సత్తుపల్లికి బైపాస్ నిర్మించేందుకు సాంకేతికపరమైన ఇబ్బందులున్నాయని అన్నారు. ఒకవైపు రిజర్వు ఫారెస్టు ఉందని, రోడ్ల నిర్మాణానికి రిజర్వు ఫారెస్టు కేటాయించటానికి అనుమతులు లేవన్నారు. మరో వైపు సింగరేణి ఓపెన్ కాస్టు గనులున్నాయని అన్నారు. అయినప్పటికీ తన సూచనలమేరకు అధికారులు మూడు విధాలుగా ప్లాన్ సిద్ధం చేస్తున్నారని, సత్తుపల్లి పట్టణ వాసులకు ఇబ్బంది రాకుండా చూసేందుకు కేంద్రప్రభుత్వ(నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా) అధికారులతో మాట్లాడతానని అన్నారు. సత్తుపల్లిలో త్వరలో అధికారులతో దీనిపై సమీక్ష ఏర్పాటుచేసి ఇబ్బందులను వారికి వివరించి న్యాయం జరిగే విధంగా కృషిచేస్తానని తుమ్మల భవనాల యజమానులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సత్తుపల్లి మండల అధ్యక్షుడు చల్లగుళ్ల నరసింహారావు, గాదె సత్యనారాయణ, చలసాని సాంబశివరావు, కిరాణా మర్చంట్స్ అధ్యక్షుడు వనమా వాసు, బోనగిరి చెన్నారావు, కూసంపూడి మురళి, పలు వర్తక, వాణిజ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మంత్రి తుమ్మలకు వినతిపత్రం ఇస్తున్న భవనాల యజమానులు

నగదు బహుమతుల పంపిణీ

వైరా: మండలంలోని విప్పలమడక ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరేడు తరగతుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పలువురు దాతలు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మంగళవారం ఆపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందించారు. గ్రామసర్పంచ్ పారుపల్లి కృష్ణారావు తమ తల్లిదండ్రులు పారుపల్లి నీలమ్మ, నారాయణ జ్ఞాపకార్థం ఏడోతరగతిలో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించిన ఇమ్మడి ఉషారాణి, తేళ్లూరి నవ్యకు రూ.రెండువేలు, రూ.వెయ్యి చొప్పున అందజేశారు. పైన పేర్కొన్న విద్యార్థినులకు విప్పలమడక గ్రామానికి చెందిన కిలారు రామారావు రూ.వెయ్యి, రూ.500చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆరోతరగతిలో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించిన డబ్బూరి సాత్విక, కడియం రుతికకు రూ.వెయ్యి, రూ.500చొప్పున పారుపల్లి నాగేశ్వరరావు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి పాల్గొన్నారు.



అచుతాపురం అటవీపరిశోధనకేంద్రంలో గదిలో ఉంచిన జెండా కర్ర

మందు.. జెండావందనం బందు !

మద్యం తాగుతూ జాతీయ పండుగను మరిచిన ఉద్యోగి

తాగటం తప్పుకాదని ఎదురు ప్రశ్న

అటవీ రేంజ్ అధికారి సదానందాచారిపై చర్యలు



సదానందాచారి

అశ్వారావుపేట/ అశ్వారావుపేట టౌన్: ఆయన నిరక్షరాస్యుడు కాదు... ఏదో పెద్దగ చదువుకోని చిరుద్యోగి కాదు... ఆయనో ఉన్నత విద్యావంతుడు. ఉన్నతస్థానంలో ఉన్న ఉన్న తోద్యోగి. స్వాతంత్ర దినోత్సవాన్ని మరచి మద్యం మత్తులో జెండా ఎగురవేయకుండా వదిలేశాడు. అంతేకాదు మందు తాగడం తప్పుకాదు, జెండా ఎగురవేయకపోవడం పెద్ద నేరంకాదు దీనికెందుకు ఇంత రాద్ధాంతం. మీరు సహకరించాలి... చూసీచూడనట్టు పోవాలంటూ వ్యాఖ్యానించాడు.ఈ సంఘటన మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, అచుతాపురంలో జరిగింది. అచుతాపురం అటవీపరిశోధన కేంద్రం రేంజ్ అధికారి సదానందచారి జాతీయ జెండా ఆవిష్కరణను మరిచారు. నారంవారిగూడెంలోని ఓబెల్ట్‌షాపులో మద్యం తాగుతూ పత్రికా విలేకరులకు అడ్డంగా దొరికాడు. ఈ రోజు స్వాతంత్ర దినోత్సవం కదా అంటూ వారు ప్రశ్నించగా, జెండా ఎగుర వేయకపోవడం పెద్ద నేరమా ఏమన్నా? స్వాతంత్ర దినోత్సవం అయితే బీరు కూడా తాగకూడదా అంటూ ఎదురు ప్రశ్నలు వేశారు. విలేకరులు ఫొటోలు తీస్తున్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా తాగుతూనే ఉన్నారు. ఆ తరువాత తాపీగా లేచి కారులో ఎంచక్కా కార్యాలయానికి వెళ్లారు. ఆయనను వెంబడించి కార్యాలయానికి వెళ్లారు. జెండా ఉదయమే ఎగురవేశాను కదా.... జెండా కర్ర విరిగిపోతుందని తీసి లోపల పెట్టాము. దీనికే ఎందుకీ రాద్ధాంతం. అయినా వీటన్నిటిని పట్టించుకోకుండదు బాయి... మీరంతా సహకరించాలి. ఇదంతా మామూలే అంటూ వ్యాఖ్యానించారు. మద్యం మత్తులో అసలు జెండాను ఎగురవేయకుండానే కారు లో ఎంచక్కా ఇంటికెళ్ళిపోయాడు. అక్కడే ఉన్న బీట్ అధికారి లక్ష్మణరావును ఇదేమిటి జెండా ఆవిష్కరణ చేయకుండా వదిలేశారని ప్రశ్నించగా, రేంజర్ నేను వచ్చేవరకు జెండాను ఎవరూ ముట్టుకోవద్దని ఆదేశించారని చెప్పారు. ఇప్పుడే వస్తానంటూ బైటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆయనకోసం ఎదురు చూస్తున్నామని, ఇప్పటివరకు రాలేదని తెలిపారు.అప్పటికే సమ యం ఉదయం 11:30 అయింది. రేంజ్ అధికారిపై తక్షణమే చర్య తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఎగరని తిరంగా

దుమ్ముగూడెం: మండలంలోని కొమ్మనా పల్లి ఏకోపాధ్యాయ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు జరగలేదు. జాతీయజెండా ఆవిష్కరించాల్సిన ప్రధానోపాధ్యాయుడు గైర్హాజరయ్యారు. మంగళవారం ఉదయాన్నే పాఠశాలకు వచ్చిన విద్యార్థులు జెండా దిమ్మెతోపాటు, పాఠ శాలను అందంగా అలంకరించారు. ఉదయం ఏడునుంచి పది కొండు గంటల వరకు ప్రధానోపాధ్యాయుడి రాక కోసం ఎదురు చూశారు. ఆయన రాకపోవడంతో జెండాను పాఠశాలగదిలో ఉంచి నిరాశతో వెనుదిరిగారు.

స్వాతంత్ర్య వేడుకల్లో

దళిత మహిళా సర్పంచ్‌కు అవమానం

బూర్గంపాడు: బూర్గంపాడులోని తహసీల్దార్ కార్యాలయంలో సర్పంచ్‌కు అవమానం జరిగింది. తమతో కొబ్బరికాయ కొట్టించ కుండానే జెండా వందనం కార్యక్రమం నిర్వహించడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లా డూతూ దళిత మహిళ సర్పంచ్ అనే ఉద్దేశ్య పూర్వకంగానే చిన్నచూపుతో అగౌరవపరిచారని ఆరోపించారు. ఈ విషయమై కలెక్టరుకు ఫిర్యాదు చేయనున్నట్లు సర్పంచ్ కుమారి,ఉపసర్పంచ్ చిప్పా సుధాకర్ చెప్పారు.



జెండా వందనం జరగని పాఠశాల

లైంగిక వేధింపుల ఘటనలో హెచ్ఎం సస్పెన్షన్

ఖమ్మం ఎడ్యుకేషన్ : ఖమ్మం జిల్లా బోనకల్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడిని డి. రమణయ్యను మంగళవారం సస్పెండ్ చేస్తూ డీఈవో విజయలక్ష్మీబాయి ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల పాఠశాలలో విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు ఈ చర్య తీసుకున్నట్లు డీఈవో పేర్కొన్నారు.

కోమాలోనే డాక్టర్ ఝాన్సీలక్ష్మీ

నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యేక వైద్యం

సోమవారం అర్ధరాత్రి కొత్తగూడెం చేరిన మృతదేహాలు



కామినేని ఆసుపత్రిలో ఝాన్సీ తనయుడితో మాట్లాడుతున్న మంత్రి పద్మారావు

కొత్తగూడెం క్రైం: కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రసూతి వైద్యురాలు ఝాన్సీలక్ష్మి ఇంకా కోమాలోనే ఉన్నట్లు తెలిసింది. నార్కెట్‌పల్లిలోని కామినేని వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె మెదడులో రక్తం గడ్డకట్టినట్లు గుర్తించిన వైద్యులు అత్యవసర వైద్యసేవలను అందిస్తున్నారు. వారు ప్రయాణిస్తున్న కారు వేగంగా వెళ్లి ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో ఆమె భర్త విజయ్‌కుమార్, తల్లి సావిత్రి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అపస్మారస్థితిలో ఉన్న ఝాన్సీలక్ష్మిని కామినేని ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో వెంటిలేషన్‌పై ఉంచి చికిత్స చేస్తున్నారు. ఆమెను పరీక్షించిన డాక్టర్లు 24 గడిచిన తరువాత గానీ చెప్పలేమని పేర్కొన్నట్లు ఆమె బంధువులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఆమె శరీరం వైద్యానికి సహకరిస్తున్నట్లు తెలిసింది.

సోమవారం అర్ధరాత్రి కొత్తగూడెం చేరిన మృతదేహాలు

డాక్టర్ మద్దికాయల విజయ్‌కుమార్, డాక్టర్ ఝాన్సీలక్ష్మీ తల్లి సావిత్రమ్మ మృతదేహాలు సోమవారం రాత్రి కొత్తగూడెం చేరుకున్నాయి.సోమవారం ఉదయం కారులో తేనేటి విందు, సాయంత్రం కోడలి రిసెప్షన్‌కు వెళ్లాల్సిన ఈ డాక్టర్ దంపతుల ప్రయాణం విషాదంగా మిగిలింది.

30ఏళ్లుగా వైద్యం

కొత్తగూడెం బర్లిపేట్ ఏరియాలో వీరిరువురు ఇళ్లు, ఆసుపత్రిని ఒకే చోట నిర్మించుకున్నారు. ఒక్కగానొక్క కుమారుడు హర్ష పేరు మీదనే హర్ష క్లినిక్‌ను స్థాపించి 30సంవత్సరాలుగా వైద్యవృత్తిలో కొనసాగుతున్నారు. కుమారుడు హర్ష నిశ్చితార్థం ఈనెల 12న వైభవంగా జరిగింది. ఆ ఇంట్లో ఒకేరోజు రెండు వేడుకలు జరిగా యనే విషయం కూడా చాలా మందికి తెలియని విషయం. 12న డాక్టర్ ఝాన్సీ మేనకోడలు వైష్ణవి పెళ్లి వేడుకలతో పాటు అదే రోజు వారింట్లో తమ కుమారుడి నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. కాగా, ఈకార్తీక మాసంలో పెళ్లి నిశ్చయం మైనట్లు తెలిసింది. సోమవారం సాయంత్రం వరుడు కిరణ్ స్వగ్రామమైన జడ్చర్లలో వివాహ రిసెప్షన్ ఉండటం... ఈ వేడుకకు అమెరికాలో స్థిరపడ్డ ఆమె సోదరుడు దాసరాజు సత్యనారాయణ తేనేటి విందుకు హైదరాబాద్ రావాల్సిందిగా ఆహ్వానం పలకడంతో సోమవారం ఉదయాన్నే బయలుదేరారు. డాక్టర్ దంపతులు కారు ప్రమాదానికి గురయ్యారు. కాగా విజయ్‌కుమార్, ఝాన్సీ లక్ష్మిల తనయుడు హర్ష మంగళవారం అర్ధరాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి బుధవారం ఉదయం కల్లా కొత్తగూడెం చేరుకుని తండ్రి, అమ్మమ్మ అంత్యక్రియల్లో పాల్గొననున్నాడు.

ఝాన్సీ చికిత్స వివరాలు తెలుసుకున్న మంత్రి పద్మారావు

కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝాన్సీకి అదతుతున్న సేవలను ప్రొహిబిషన్, ఎక్సైజ్, యువజన సర్వీసులు క్రీడల శాఖామంత్రి పద్మారావు గౌడ్ తెలుసుకున్నారు. కొత్తగూడెంలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరై తిరిగి వెళుతూ కామినేని ఆసుపత్రికి వెళ్లారు. అక్కడే ఉన్న ఝాన్సీ తనయుడిని పరామర్శించారు. ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చేయాలని కామినేని ఆసుపత్రి వైద్యవర్గాలను మంత్రి

యాపిల్‌లోడ్ లారీ బోల్తా



బోల్తాపడిన లారీ

వైరా: మండలంలోని తాటిపూడి-జింకలగూడెం గ్రామాల ప్రధాన రహదారిపై మంగళవారం తెల్లవారుజామున యాపిల్ కాయల లోడ్‌తో వెళ్తున్నలారీ బోల్తాపడింది. హిమాచల్‌ప్రదేశ్ నుంచి ఈ లారీ హైదరాబాద్ వెళుతుండగా లారీటైరు పంక్చర్ కావడంతో ఈఘటన జరిగింది. లారీలోని యాపిల్ పెట్టెలు రోడ్డుపై పడిపోయాయి. మరో రెండు యాపిల్ లోడ్‌తో ఉన్న లారీలు కూడా వెంటనే ఉండటంతో బందోబస్తు చేసుకున్నారు.

ఆవును ఢీకొట్టిన ద్విచక్రవాహనం

ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు



సురేష్ మృతదేహం

కారేపల్లి : అడ్డుగా వచ్చిన ఆవును ఢీకొట్టటంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో మంగళవారం జరిగింది. ఈ ఘటనలో మరో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం. విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన కుర్సంసురేష్,(32) ఏనుగ రమేష్, పరిటాలసాంబ రాత్రి సమయంలో మోటారు సైకిల్‌పై కారేపల్లి వెళుతున్నారు. బజ్యాతండా బస్టాండ్ సమీపంలో ఎదురుగా ఆవు అడ్డు వచ్చింది. బండి వేగంగా వెళుతుండటంతో ఆవును ఢీ కొట్టింది. బండిపై ఉన్న ముగ్గురు కిందపడ్డారు. సురేష్‌ను స్థానికులు మండల కేంద్రంలోనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. సంఘటన స్థలానికి ఎస్ఐ అన్నెం కిరణ్‌కుమార్ సందర్శించారు. కేసు నమోదు చేశారు.మృతిచెందిన సురేష్ భార్య గర్భవతి.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురికి గాయాలు

తల్లాడ: ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి గాయాలయ్యాయి. ముకలపల్లి మండలం గండిప్రోలుకు చెందిన వీరు హైదరాబాద్ నుంచి గండిప్రోలుకు ద్విచక్రవాహనంపై బయల్దేరారు. మార్గమధ్యలో అన్నారుగూడెం వద్ద ఎదురుగా వస్తున్న కారును తప్పించే ప్రయత్నంలో రోడ్డు పక్కన ఆపి ఉన్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టారు. అదుపుతప్పి రోడ్డుపై పడటంతో దీంతో కరసం గిరి, అతని భార్య రత్నమ్మ, కుమార్తె రూతులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108వాహనంలో చికిత్స కోసం ఖమ్మం తరలించారు.

లారీ, ఆటో ఢీ-ముగ్గురికి గాయాలు

మరో ఘటనలో తల్లాడలోని ఐఎంఎల్ డిపో సమీపంలో సోమవారం రాత్రి లారీ, ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్నముగ్గురికి గాయాలయ్యాయి. తల్లాడ నుంచి అన్నారుగూడెం వెళ్తున్న ఆటోను కొత్తగూడెం నుంచి తల్లాడ వైపు వస్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ లింగం స్టాలిన్, తాళ్లూరి శ్రీనివాసరావు, గుమ్మా హరిలకు గాయాలయ్యాయి.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 5,7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	03

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300


- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	19
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	11
టీటీడీ సదనం	26	05
సౌమిత్రి సదనం	30	09

సంప్రదించండి..

దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి నంబర్‌వన్

వచ్చే ఐదేళ్లల్లో 25 కొత్తగనుల ప్రారంభం ● స్వాతంత్ర్య వేడుకల్లో సింగరేణి సీఎండీ శ్రీధర్

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: బొగ్గుఉత్పత్తిలో సింగరేణి జాతీయస్థాయిలో నంబర్‌వన్‌గా నిలిచిందని ఆ సంస్థ చైర్మన్‌అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్ తెలిపారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని సింగరేణి ప్రకాశం గ్రౌండ్ లో 71వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు జాతీయజెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. విద్యార్థుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో మణుగూరు, మందమర్రి, కాశీపేట, కొత్తగూడెం, భూపాలపల్లిలో కొత్తగనులు ప్రారంభిస్తామన్నారు. వచ్చే ఐదేళ్లల్లో 25 కొత్తగనులకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం రాష్ట్ర కరెంట్ అవసరాలు తీరుస్తోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సంస్థలో 66మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మరో 800మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్‌ప్లాంట్‌ను నిర్మిస్తామన్నారు. పర్యావరణ సహిత చర్యలోభాగంగా సంస్థ ఆధ్వర్యంలో కొన్ని ఏరియాల్లో 100 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తామన్నారు. సింగరేణి సంస్థలో గిరిజనుల కోసం 665 బదిలీ వర్కర్ ఉద్యోగాలకు ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. రెండేళ్లలో సింగరేణిసంస్థలో కొత్తగా 5,500 ఉద్యోగాలు కల్పించి అత్యంత పారదర్శకంగా నియామకాలు జరిపినట్లు తెలిపారు. రానున్న కొత్తగనుల్లో అవసరాలను ఆధారంగా ఉద్యోగ నియామకాలు చేపడతామన్నారు. సింగరేణి ఆణిముత్యాల ద్వారా ఇచ్చిన శిక్షణలో 82 మంది పోలీస్‌శాఖలో ఉద్యోగాలు పొందారని వివరించారు. తెలంగాణాకు హరితహారంలో భాగంగా కోటి మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యామని ఇప్పటికే 67లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేంద్ర బొగ్గుశాఖ అన్ని బొగ్గుపరిశ్రమల్లో 15 రోజులపాటు పరిసరాల పరిశుభ్రతపై స్వచ్ఛ్ పక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా సమీప, పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి మౌలికసదుపాయాలు, ఉచిత వైద్యశిబిరాల ఏర్పాటుకు రూ. 20కోట్ల నిధులు కేటాయించామన్నారు. సంస్థ కృషికి గుర్తింపుగా గత మేడే రాష్ట్ర కార్మికశాఖ సింగరేణి సంస్థకు బెస్ట్‌మేనేజ్‌మెంట్ అవార్డును బహూకరించిందన్నారు. కేంద్రం నుంచి నేషనల్ అవార్డు ఫర్ ఎక్సలెన్ ఇన్‌కాస్ట్ మేనేజ్‌మెంట్‌ను కూడా అందచేసిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా 11ఏరియాల్లోని విధు లు సక్రమంగా నిర్వహించి బొగ్గు ఉత్పత్తిలో సహకరించిన ఉత్తమ సింగరేణీయులు 11మందిని సింగరేణి సీఎండీ సత్కరించి బహుమతులను అందచేశా రు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పా) పవిత్రన్‌కుమార్, సింగరేణి డైరెక్టర్లు భాస్కర్ రావు (పీపీ), చంద్రశేఖర్ (ఆపరేషన్), శంకర్ (ఈఅండ్ఎం), జీఎంలు ఆనందరావు, మసూద్ ముజాహిద్, బసవయ్య, రాం బద్రిరాజు, టీబీజీకేఎస్ నాయకులు కెంగర్ల మలయ్య, కనకరాజు, అధికారుల సంఘం అధ్యక్షుడు గడిపెల్లి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.



సింగరేణి ఉత్తమ అధికారిగా అవార్డు అందుకుంటున్న కృష్ణమోహన్‌రావు

గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ట్రైకార్ కింద రూ.1.84 కోట్లతో యూనిట్ల మంజూరు

గిరిజన విద్యార్థులకు 717.55 లక్షలు ఉపకార వేతనాల విడుదల

భద్రాచలం ఆర్డీవో శివనారాయణరెడ్డి

భద్రాచలం: గిరిజనుల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తోందని భద్రాచలం ఆర్డీవో శివనారాయణ రెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భద్రాచలం ఐటీడీఏ ద్వారా గిరిజనుల అభివృద్ధికి రూ. కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన జాతీయ పతాక ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత ఆర్డీవో జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం వివిధ పాఠశాలల నుంచి విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ఇరు జిల్లాల్లోని 321 గిరిజన విద్యా సంస్థల్లో 31,778 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. గత ఏడాది పదో తరగతిలో 3,137 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 2,582 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఉపకార వేతనాల కింద రూ.102.18 లక్షలు విడుదల చేసినట్లు వివరించారు. రాజీవ్ విద్యా దీవెన పథకం కింద రూ.38.36 లక్షలతో 1160 మంది విద్యార్థులు లబ్ధిపొందారన్నారు. అంబేద్కర్ ఓవరిస్ విద్యానిధి కింద రూ.20 లక్షలు ఇద్దరు విద్యార్థుకు మంజూరు చేశామని పేర్కొన్నారు. రెండు పడకల గృహ నిర్మాణ పథకం కింద పినపాక నియోజకవర్గంలో 400, భద్రాచలంలో 258, అశ్వారావుపేటలో 400, వైరాలో 80, ఇల్లెందులో 160 ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని, ఇందులో 400 పూర్తి కాగా 100 పనులకు ప్రారంబోత్సవం చేశామని మిగిలిన 918 పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ల పథకం కింద జూన్ రెండు నుంచి ఇప్పటి వరకు 1701 మందికి ఇచ్చామన్నారు. ట్రైకార్ కింద 92 మంది లబ్దిదారులను ఎంపిక చేసి రూ.184 లక్షలు అందజేశామన్నారు. పేదరిక నిర్మూలన పథకం కింద 12 మండలాల్లో 37,925 గిరిజన నిరుపేద, పేద కుటుంబాలు సంఘాలుగా చేర్చామన్నారు. 52 ఎల్డర్ సంఘాలు ఏర్పాటు చేసి 12 మండలాల్లో 143.97 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు.

మరోసారి జెండా ఆవిష్కరణకు ఇబ్బందులు

భద్రాచలం ఐటీడీఏకు పూర్తిస్థాయి పీవో లేకపోవడంతో స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ సమయంలో ఇబ్బందులు తలెత్తాయి. రెండేళ్లుగా పూర్తిస్థాయి పీవో లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా అప్పటికప్పుడు ఉన్నతాధికారులు వచ్చి జెండా ఆవిష్కరణ నిర్వహిస్తున్నారు. ఈసారి అదే రీతిలో భద్రాచలం ఆర్డీవో బి.శివనారాయణరెడ్డి జెండా ఆవిష్కరించారు.

హెవీవాటర్‌ప్లాంట్‌లో పంద్రాగస్టు వేడుకలు

అశ్వాపురం: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని అశ్వాపురం వాటర్‌ప్లాంట్ జీఎం జితేంద్ర జాతీయ జెండాను ఎగరేశారు. ఏఈసీఎల్ స్కూల్ గ్రౌండ్‌లో ఈ వేడుకలు జరిగాయి. అనంతరం సీఐఎస్ఎస్ సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. వేడుకల్లో భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీజీఎంలు అరుణ్‌బోస్, ఏడీఎంవో బోస్, సీఏవో అంజనీకుమార్, ఏఈసీఎస్ స్కూలు ప్రిన్సిపాల్ వెంకన్న పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్ అందజేస్తున్న ఆర్డీవో



జెండా ఆవిష్కరిస్తున్న హెవీవాటర్‌ప్లాంట్ జీఎం





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గరుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామి

● అభివృద్ధి పథంలో ఖమ్మం జిల్లా ● మహనీయుల త్యాగాల స్ఫూర్తిగా మరింత ముందుకు
● 'సీతారామ'తో జిల్లాను సస్యశ్యామలం చేస్తాం ● స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి తుమ్మల

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

రాష్ట్రప్రభుత్వం రూపొందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలులో జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. స్వాతంత్ర్య సమరంలో మహనీయుల త్యాగాల స్ఫూర్తిగా అభివృద్ధిలో మరింత ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 71వ స్వాతంత్ర్య వేడుకలకు మంత్రి తుమ్మల ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మంత్రి ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ, పండిట్ నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్, ఆజాద్, భగత్ సింగ్ వంటి మహనీయుల త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కొనియడారు. మూడేళ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో జిల్లా అగ్రగామిగా ఉందని మంత్రి పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమంలా అమలు చేస్తున్నారని, జిల్లాలో 5కోట్ల 46లక్షల మొక్కలు నాటడమేగా కుండా వాటిని పరిరక్షించే చర్యలు కూడా చేపట్టామని, తద్వారా హరితహారంలో జిల్లా అగ్రగామిగా నిలిచిందన్నారు.

వ్యవసాయ రంగానికి ఊతం..

రాష్ట్రంలో రైతులను ఆదుకునేందుకు పెట్టుబడికోసం ఎకరానికి రూ.4వేలు అందజేయాలని నిర్ణయించిన విషయాన్ని గుర్తుచేశారు. సాగులో శాస్త్రీయ విధానాలపై రైతు లకు ఆత్మ శిక్షణ కార్యక్రమాలు, రైతు సదస్సులు, కిసాన్ మేళాలు వంటివి నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.1650కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. సాదాబైనామా అమలులో రాష్ట్రంలోనే జిల్లా ముందుందన్నారు. ఇప్పటికే 96వేల మంది రైతులకు పట్టాలు పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర అవతరణ తరువాత విద్యుత్తు కోతను అధిగమించి వ్యవసాయానికి 24గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రూ.7వేల 290కోట్ల వ్యయంతో భద్రాద్రి పవర్ ప్లాంట్‌తో 1060మెగా వాట్ల విద్యుత్తు అందించి తెలంగాణలో చీకటిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

సీతారామతో సస్యశ్యామలం

దశాబ్దాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం ఎదురు చూస్తున్న దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చేతులమీదుగా శంకుస్థాపన చేశామన్నారు.



హెలికాప్టర్‌లో ఖమ్మం చేరుకున్న మంత్రి తుమ్మల

రూ.8వేలకోట్లతో చేపట్టిన పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇది పూర్తిచేసి 10లక్షల ఎకరాలకు సాగు నీరందిస్తామని, తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కరువు రక్కసి నుంచి విముక్తి లభించబోతోందన్నారు. భక్తరామదాసు ప్రాజెక్టును నిర్దేశించిన సమయానికి ముందే పూర్తి చేశామని గుర్తుచేశారు. ఎన్నోఏళ్లుగా మోక్షంలేని పాలేరు పాతకాల్వకు పునరుజ్జీవం కల్పించామన్నారు. జిల్లాలో రూ.572కోట్ల ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టిన సాగర్ ఆధునీకరణ పనులు తుదిదశకు చేరుకున్నాయని, రూ.173కోట్లతో 697చెరువుల పునరుద్ధరణ జరిగిందన్నారు.

జిల్లాకు జాతీయ రహదారులు

జిల్లాలో జాతీయ, రాష్ట్రీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రోడ్లు వేస్తున్నామన్నారు. జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుస రోడ్లు నిర్మించబోతున్నామని మంత్రి తెలిపారు. రూ.1601కోట్లతో మొత్తం రూ.1,713కి.మీ రహదారి విస్తరణ, వంతెనల పనులు జిల్లాలో జరుగుతున్నాయని మంత్రి వివరించారు. రూ.1700 కోట్లతో సూర్యాపేట-ఖమ్మం, కోదాడ-ఖమ్మం, ఖమ్మం-అశ్వారావుపేటకు జాతీయ రహదారులు నిర్మిస్తున్నామన్నారు. కొత్తగూడెం నుంచి సత్తుపల్లి రూ.704కోట్లతో 53కి.మీల రైల్వే లైన్ మంజూరైందన్నారు. దీనికి ముఖ్యమంత్రి చేతులమీదుగా శంకుస్థాపన చేయిస్తామన్నారు. జిల్లాలో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యసేవలు మరింత విస్తృతం చేశామన్నారు. ఖమ్మంలో మాతా శిశు ఆరోగ్య పరిరక్షణకు రూ.20కోట్లతో 150పడకల నూతన కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. జిల్లాలో 154ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియం ప్రవేశపెట్టా



ఖమ్మం పోలీస్‌గ్రౌండ్‌లో ప్రసంగిస్తున్న మంత్రి

మని, పాఠశాలల్లో మరుగుదొడ్లు, మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.

ఇంటింటికి శాశ్వత తాగునీరు

మిషన్ భగీరథ కింద ఇంటింటికి సురక్షిత శాశ్వత తాగునీటిని రూ.1831కోట్లతో అందించబోతున్నామని తెలిపారు. వచ్చే ఉగాది నుంచి ఇంటింటికి తాగునీటి సదుపాయం కల్పిస్తామన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం లో ఎర్రవెల్లి తర్వాత జిల్లాలోని డబుల్ బెడ్‌రూం నిర్మాణం వేగంగా పూర్తిచేసి ప్రారంభించామన్నారు. జిల్లాకు 8600 గృహాలు మంజూరుకాగా 2670 గృహాలు పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జిల్లాలో మైనార్టీలకు ఏడు గురుకుల విద్యాలయాలు ప్రారంభించామని, గిరిజన సంక్షేమంలో భాగంగా రూ.4.14కోట్లతో 7336 మందికి లబ్ధి చేకూర్చామన్నారు. రాష్ట్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన గొర్రెలఅభివృద్ధి పథకం కింద జిల్లాలో రూ.23కోట్లు ఖర్చు చేశామన్నారు. ఉపాధిహామీ కింద 52,396 కుటుంబాలకు ప్రధానమంత్రి సురక్ష యోజన బీమా చేయించామని తెలిపారు. మత్స్యకారుల సర్వతోముఖాభివృద్ధికి 3,722 యూనిట్లు మంజూరు చేశామన్నారు. ఉపాధి కల్పనలో భాగంగా ఖమ్మంలో ఐటీహబ్‌కు శంకుస్థాపన చేశామన్నారు. ఖమ్మంలో లకారం చెరువు సుందరీకరణ, గోళ్లపాడు చానల్ నిర్మాణం, నూతన ఆర్టీసీ బస్టాండ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి భద్రత పరిరక్షణకు పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లాలో పలు శాఖల్లో విశిష్టసేవలను అందించిన ఉత్తమ ఉద్యోగులకు మంత్రి తుమ్మల పురస్కారాలను అందజేశారు. వేడుకల్లో కలెక్టర్ లోకేష్‌కుమార్, పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, జిల్లా న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్, జడ్పీ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత, ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్ కుమార్, తాటి వెంకటేశ్వర్లు, వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారా యణ, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి, సీడ్ డెవ లప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బేగ్, డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హెలికాప్టర్‌లో వచ్చిన మంత్రి తుమ్మల

ఇటీవల అస్వస్థతకుగురై చికిత్స అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి ఖమ్మానికి హెలికాప్టర్‌లో ఉదయం 8.40 గంటలకు పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అనంతరం మంత్రి నేరుగా పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌కు వెళ్లి 9గంటలకు జాతీయ జెండాను ఎగురవేశారు.

ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

●భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్వాతంత్ర్యవేడుకల్లో ఎక్సైజ్ మంత్రి పద్మారావు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రొహిబిషన్, ఎక్సైజ్, యువజన సర్వీసులు క్రీడల శాఖామంత్రి పద్మారావు పేర్కొన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో నిర్వహించిన 71వ స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాలను చేపట్టి రాష్ట్రంలోనే జిల్లాను నెంబర్-1 స్థానంలో నిలిపేందుకు కృషిచేస్తోందన్నారు. మిషన్‌కాకతీయ పథకంలో భాగంగా 1, 2, 3 దశల్లో 1159 చెరువులు అభివృద్ధి పనులు చేపట్టి రూ. 308. 58కోట్లు ఖర్చుచేశారని తెలిపారు. మరమ్మతులు, పునరుద్ధరణ, ఆధునీకరణ కింద 13,445 ఎకరాల స్థిరీకరించేందుకు 31 చెరువులకు రూ.28.39కోట్లు మంజూరు చేశామన్నారురు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, ఎస్పీ అంబర్‌కిషోర్ జా తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న మంత్రి పద్మారావు

డీసీసీబీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ఖమ్మం వ్యవసాయం: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డీసీసీబీ ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు బ్యాంకు ఆవరణలో మువ్వన్నెల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈవో నాగ చెన్నారావు, జీఎం వసంతరావు, డైరెక్టర్ పనుకొల్లు రామబ్రహ్మం, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు

ఫొటోప్రదర్శనను ప్రారంభించిన శిక్షణ కలెక్టర్

ఖమ్మం కలెక్టరేట్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం వివిధ శాఖలు ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి పథకాల ఫోటో ప్రదర్శనను జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్, పోలీస్ కమీషనర్ తఫ్సీర్ ఇక్బాల్‌తో కలిసి శిక్షణ కలెక్టర్ హన్మంత్ కొడింబా ప్రారంభించారు. రోడ్లుభవనాలు, వ్యవసాయశాఖ, మిషన్ కాకతీయ, మిషన్‌భగీరథ, భక్తరామదాసు ప్రాజెక్టు, పాలేరు పాతకాలువకు సంబందించిన పురోభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన ఫోటోలను వారు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఫొటోఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న శిక్షణ కలెక్టర్ హన్మంత్ కొడింబా

అలరించిన ప్రదర్శనలు

ఖమ్మం సాంస్కృతికం: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఖమ్మంలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. విద్యార్థులు చక్కటి వేషధారణతో చేసిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి. జిల్లాస్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన జిమ్నాస్టిక్స్ ప్రదర్శన అలరించింది. వివిధ శాఖలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను తెలుపుతూ శకట ప్రదర్శన సైతం ఆకట్టుకుంది.



మాతాశిశుసంక్షేమశాఖ శకటం



అటవీశాఖ శకటం



ఉపాధిహామీ శకటం



జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ శకటం

మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

మధిర: దెందుకూరు ఉన్నతపాఠశాలలో మంగళవారం అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన ఐదుగురు ప్రభుత్వ విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పి.హన్మంతరావు, సభ్యులు ప్రభాకర్, శ్రీహరి, దినకర్‌బాబు, కొండలరావు, తిరుమలరావు, స్వరాజ్, బద్రీ, ప్రవీణ్, చందు, ఆనంద్, రమేష్ పాల్గొన్నారు. దళితవాడ ప్రాథమిక పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం, అమరనేని వెంకటనారాయణ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలను అందజేశారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎస్‌ఐ లవణకుమార్



మధిర కోర్టులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మెజిస్ట్రేట్ రాజేష్



టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జెండాను ఎగురవేస్తున్న సీఐ శ్రీధర్



నగర పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న చైర్‌పర్సన్

మధిర టౌన్: స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం మధిర పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మధిర మునిసిఫ్ కోర్టులో మెజిస్ట్రేట్ రాజేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో న్యాయమూర్తులు శ్రీకాంత్, మధుమతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసంశెట్టి కోటేశ్వరరావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీధర్‌గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఐ తిరుపతిరెడ్డి, పోలీసులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. నగరపంచాయతీ కార్యాలయంలో, దళితవాడలోని గాంధీ విగ్రహంవద్ద చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి జాతీయ జెండాను ఎగురవేశారు. సబ్‌జైలులో జైలర్ రాజ్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మంగీలాల్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వేమిరెడ్డి వెంకట్రావమ్మ, మండల కాంగ్రెస్ కార్యాలయంలో అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ఎమ్మెల్యే భట్టి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల రమణగుప్తా, టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిరెడ్డి రామనాథం, భరత్ విద్యాసంస్థల్లో డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, మిలీనియం పాఠశాలలో ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్, సుశీల కళాశాలలో కరస్పాండెంట్ కరివేద వెంకటేశ్వరరావు, లిటిల్‌హార్ట్స్ స్కూల్లో కరస్పాండెంట్ నారాయణరావు, టీవీఎం, గర్ల్స్ హైస్కూళ్లలో ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, వై.పద్మావతి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ రామ్‌కిషోర్‌రెడ్డి, ఐబీ కార్యాలయంలో డీఈ నారాయణ, ఎన్నెస్పీ కార్యాలయంలో జేఈ రాంప్రసాద్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడీఈ కిరణ్‌చక్రవర్తి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ బాబూరావు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రవికిషోర్, ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అధ్యక్షుడు ఇరుకుళ్ల లక్ష్మీనర్సింహారావు, వర్తకసంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు వేముల తిరుపతిరావు జాతీయజెండాను ఎగురవేశారు.

ముదిగొండలో: ముదిగొండ మండలంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పసుపులేటి లక్ష్మి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉసికల సుధారాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ లవణకుమార్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మందరపు నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బోనకల్‌లో: మండలంలో మంగళవారం అన్ని గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.సుదర్శన్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిట్టుమోదు నాగేశ్వరరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వరాల శ్రీనివాస్, పీహెచ్‌సీలో వైద్యాధికారి సురేష్, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఏఈ భాస్కర్ పతాకావిష్కరణ చేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, పార్టీ కార్యా లయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు.

చింతకానిలో: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సామ్రాజ్యం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు, పోలీస్‌స్టేషన్‌ల్లో ఎస్సై పి.సురేష్, నాగులవంచ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవోఆర్డీ రామయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రామకృష్టాపురం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి శ్రీనివాస్ భారత్‌దేశపు చిత్రపటాన్ని రంగులతో వేశారు. ఆ చిత్రపటం పలువరిని ఆకట్టుకుంది. పాఠశాల ఉపాధ్యాలు శ్రీనివాస్‌ను అభినందించారు. అనంతరం శెట్టి మనోహర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతిలో 8.3 పాయింట్లు సాధించిన విద్యార్థులకు స్థానిక తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు బహుమతుల ప్రదానం చేశారు. పలు ప్రైవేటు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు.

ఎర్రుపాలెంలో: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయలతోపాటుగా పాఠశాలలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయలలో స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహంచారు. స్థానిక సెంట్‌విన్సెంట్ పాఠశాలలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ వేడుకలలో ఎంపీపీ చావా అరుణ, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీనివాసరావు, తహసీల్దార్ అన్సారి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్‌ఐ ఆంజనేయులు, సొసైటీ సభ్యులు కడియం శ్రీనివాసరావు, అన్నిగ్రామాల సర్పంచులు, రాజకీయ పార్టీల మండల నాయకులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ వెంకట్రావమ్మ



సబ్‌జైలులో జాతీయ జెండాకు అభివాదం చేస్తున్న ఖైదీలు, వార్డర్‌లు



ఎర్రుపాలెంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ







ముదిగొండలో జాతీయ జెండాకు వందనం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో, బోనకల్‌లో జాతీయజెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సుదర్శన్‌రావు, చింతకానిలో భారతదేశ చిత్రపటం, వేషధారణలో విద్యార్థులు

దేశసమగ్రతను కాపాడే బాధ్యత ఉపాధ్యాయులదే

- టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రాజు



మాట్లాడుతున్న మనోహర్‌రాజు

మధిర: దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి దారిచూపుతూ రాజ్యాంగ విలువలను రక్షిస్తూ దేశ సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.మనోహర్‌రాజు అన్నారు. మంగళవారం సీపీఎస్ స్కూల్లో జిల్లా కార్యదర్శి పీవీఆర్‌కె.ప్రసాదరావు అధ్యక్షతన మధిర డివిజన్ సంఘ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ, ఉపాధ్యాయరంగాలను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ఈసమస్యలపై భవిష్యత్‌లో జరగబోయే ఉద్యమాల్లో ఉపాధ్యాయులు చురుగ్గా పాల్గొనాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్, మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాల అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, నాగూల్‌మీరా, ఆర్‌బీ.శ్రీనివాసరావు, రమేష్, యాకుబ్‌పాషా, హన్మంతరావు, కృష్ణయ్య, సంగమేశ్వరరావు, శ్రీహరి, రాజు, శైలాకుమారి, స్వర్ణలత, డాన్‌బాస్కో పాల్గొన్నారు.

పారుశుధ్యంపై అవగాహన

చింతకాని: మండలపరిధిలోని నాగులవంచ గ్రామంలో విషజ్వరాల వస్తున్న నేపథ్యంలో గ్రామస్థులకు పారుశుధ్యం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు, సాక్షరభారత్ కోఆర్డినేటర్లు మంగళవారం ఆవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ తిరిగి మురికి నీటి నిల్వాలు, ఇంటి పరిసరాలలో ఆపరిశుభ్రతను పరిశీలించి వాటిపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఈవోఆర్డీ రామయ్య,సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

దేశభక్తి గీతాలపై పోటీలు అభినందనీయం: డాక్టర్ రామనాథం



బహుమతులు అందజేస్తున్న రామనాథం

మధిర: స్థానిక టీవీఎం హైస్కూల్లో మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం దేశభక్తి గీతాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు పల్లపోతు ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి పెంపొందేలా ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి ఎల్.రాజేశ్వరి, ద్వితీయ బహుమతి బి.శిరీష, తృతీయ బహుమతి పి.క్రాంతి, జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి సీహెచ్.లలిత, ద్వితీయ బహుమతి ఎం.శృతి, తృతీయ బహుమతి బి.జోయల్, ఆరుగురికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. న్యాయనిర్ణేతలుగా ఈ.వీరయ్య, డి.భాస్కర్, జి.రామకృష్ణ వ్యవహరించగా పబ్బతి రామబ్రహ్మం, పూసపాటి శివప్రసాద్, కె.నాగరాజు పాల్గొన్నారు. టీఆర్ఎస్ నాయకులు లింగాల కమలరాజు, మల్లాది వాసు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇరుకుళ్ల లక్ష్మీనర్సింహారావు, మాధవరపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంకుపైకెక్కి యువకుడు హల్‌చల్

కారేపల్లి: కారేపల్లి సంత సమీపంలో వాటర్‌ట్యాంకు ఎక్కి ఓ యువకుడు మంగళవారం రాత్రి హల్‌చల్ సృష్టించాడు. భరత్‌నగర్‌కాలనీకి చెందిన కళ్యాణఅనే యువకుడు మద్యసేవించి కాలనీలోని వాటర్‌ట్యాంక్‌పైఎక్కి దూకుతానంటూ బెదిరించాడు. విషయం తెలుసుక్ను ఎస్‌ఐ కిరణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకోని దింపే ప్రయత్నం చేస్తుండుగా కళ్యాణ్‌కు పైనే పిట్స్‌వచ్చి పడిపోయాడు. దింతో కొంతమంది యువకులు ట్యాంక్ పైకెక్కికళ్యాణ్‌ను కిందికి తీసుకొవచ్చారు. అతడిని ఆసుపత్రి తరలించారు. కుటుంబసమస్యలతోనే ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్టు స్థానికులు తెలిపారు.

జెండా ఊంచా రహే హమారా..

- గ్రామగ్రామాన మువ్వన్నెల రెపరెపలు
- జెండా ఎగురవేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు
- ఆకట్టుకున్న విద్యార్థుల వేషదారణ



వైరాలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్, ఏసీపీ శ్రీధర్‌రెడ్డి


ఎంపీపీ, జడ్పీటీసీ, తహసీల్దార్


గాంధీ చిత్రపటానికి జ్యోతి వెలిగిస్తున్న పశ్చిమగోదావరి జిల్లా అదనపు జడ్జి సునీత


కాంగ్రెస్ నాయకుడు పువ్వాళ్ల


ఏన్కూరులో జెండాతో చిన్నారి

వైరా: మండల వ్యాప్తంగా 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్‌లాల్ తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. వైరా పోలీసు సహాయ కమిషనర్ కార్యాలయంలో ఏసీపీ ఎం.శ్రీధర్‌రెడ్డి మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సమత జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు బొర్రా ఉమాదేవి, వైస్‌ఎంపీపీ తన్నీరు జ్యోతి, ఎంపీడీవో మల్లీశ్వరి, ఎస్‌ఐ ఆంజనేయులు పాల్గొన్నారు. పోలీసు సర్కిల్ కార్యాలయంలో సీఐ నాయుడు మల్లయ్యస్వామి జాతీయ జెండా ఎగురవేశారు. మండలంలో అనేక చోట్ల జాతీయ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధు లు, నాయకులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకల్లో పశ్చిమ గోదావరి అదనపు న్యాయమూర్తి

వైరా మండలం సోమవరం ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవంలో పశ్చిమగోదావరి జిల్లా అదనపు న్యాయమూర్తి కొండబోలు సునీత పాల్గొన్నారు. సోమవరం గ్రామానికి చెందిన సునీత కుటుంబసభ్యులతో కలిసి వ్యక్తిగత పనులపై ఈ గ్రామానికి వచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతుండటంతో కుటుంబసభ్యులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

ఏన్కూరు: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ, పాఠశాలల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అరుణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగరాజు, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాధవి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో బాలా జీ, మండల వనరుల కేంద్రంలో ఎంఈవో శాంతి జెండాలను ఎగురవేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తమ తమ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మువ్వెన్నెల జెండాలు రెపరెపలాడా యి. తహసీల్దార్ సాంబశివరావు, ఎంపీపీ ఉమారాణి, ఎస్‌ఐ కృష్ణ, తదితరులు జెండాలు ఎగురవేశారు. తనికెళ్ల సెయింట్ అలోసీయెస్ పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేక ప్రదర్శనను నిర్వహించారు.

ఆకట్టుకున్న ప్రదర్శన

కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీడీ శ్రీనివాస్ విద్యార్థులచే మనమంతా ఒక్కటే అనే విధంగా ఓం ఆకారంలో కూర్చోపెట్టి వినూత్న ప్రదర్శన చేపించారు.

కారేపల్లి: మండలవ్యాప్తంగా పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాల ల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీపీ పద్మావతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో యేసుదాసు, ఎస్‌ఐ కిరణ్‌కుమార్, శ్రీకవిత కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రకాశం జాతీయ జెండాలను ఎగురవేశారు. పార్టీ కార్యాలయాల్లో నాయకులు, ప్రజాప్రతిని ధులు జెండాలను ఎగురవేశారు.


ఏన్కూరులో తహసీల్దార్ కార్యాలయంలో


విద్యార్థుల ప్రదర్శన


కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల జెండావందనం



కొణిజర్లలో ఎస్‌ఐ కృష్ణ, సెయింట్ అలోసీయెస్ విద్యార్థులు

కష్టాలు చూడలేకే కల్యాణలక్ష్మి పథకం

ఎమ్మెల్యే మదన్‌లాల్

కొణిజర్ల: ఆడపిల్లల పెళ్లి చేయడానికి పడే కష్టాలను చూసి సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మీ పథకాన్ని అమలు చేశారని వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ తెలిపారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణిలో ఎమ్మెల్యే పాల్గొని చెక్కులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేదప్రజల అభివృద్ధి కోసం నిరంతరం తపించే ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాంబశివరావు, ఆర్‌ఐ కొండలరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీపీ వడ్లమూడి ఉమారాణి, వైరా మార్కెట్ కమిటి ఛైర్మన్ బానోతు నరసింహరావు, డైరక్టర్ చల్లా మోహన్‌రావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిరంజీవి, ఆత్మచైర్మన్ బోడపోతుల బాబు, రచ్చా రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

20క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఏన్కూరు: మండల పరిధిలోని జన్నారం సమీపంలో సోమవారం అర్ధరాత్రి పోలీసులు రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కొణిజర్ల నుంచి జన్నారం మీదుగా ఏన్కూరు వైపు మినీవ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్నారు. ఎస్‌ఐ తోట నాగరాజు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ బియ్యం దొరికాయి. స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మంగళవారం ఉదయం రెవెన్యూ అధికారుల సమక్షంలో సివిల్‌సప్లయీస్ అధికారులకు బియ్యాన్ని అప్పగించారు.

మట్టి లారీ పట్టివేత

ఇదే మండల పరిధిలోని జన్నారం సమీపంలో సోమవారం అర్ధరాత్రి పోలీసులు అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండోసారి ఎఫ్‌డీవోకు బెస్టు అవార్డు


మంత్రినుంచి అవార్డు అందుకుంటున్న ఎఫ్‌డీవో

వైరా: వైరా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి(ఎఫ్‌డీవో) జి.శివప్రసాద్ 71వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఆర్‌అండ్‌బీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా మంగళవారం ఉత్తమ అధికారి అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకోవడం ఇది రెండోసారి. ఖమ్మం పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ లోకేష్‌కుమార్ సమక్షంలో మంత్రి తుమ్మల నుంచి అవార్డు తీసుకున్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో మొక్కలు నాటిన అధికారులు

కారేపల్లి: స్వాతంత్రదినోత్సావాన్ని పురష్కరించుకొని కారేపల్లి పెద్దమ్మతల్లి ఆలయం లో మంగళవారం అధికారులు, ప్రజాప్రతినిధులు పలు రకాల మొక్కలు నాటారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో అంబాలశ్రీనివాసరావు, సర్పంచ్ మండెపుడి రాణి, ఎంపీటీసీ బోడకృష్ణవేణి, డీటీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న దృశ్యం

ఎంఆర్ టీకాపై అవగాహన కల్పించాలి: కవిత

వైరా: మీజీల్స్ రూబెల్లా టీకాపై విస్తృత ప్రచారం నిర్వహించాలని జడ్పీచైర్‌పర్సన్ కవిత పిలుపునిచ్చారు. ఈనెల 17నుంచి వచ్చేనెల 25 వరకు ఎంఆర్ టీకాలు ఇస్తారన్నారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ సహకారంతో జిల్లాలో టీకా కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ప్రచార బెలూన్‌ను వైరాలోని రింగ్‌రోడ్డు వద్ద ఒక భవనంపై కవిత మంగళవారం ఆవిష్కరించారు. లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రచార బెలూన్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీచైర్‌పర్సన్

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C
అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 - 4 -1 +1 -2 +1 -3 +1 - 4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 6 4 2 1 3 5
C O U S I N N S O C U I
1 2 3 4 5 6 6 4 2 1 3 5
R E A S O N N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 12 1 21 7 8
S M I L E L A U G H
+1 +2 +3 +4 +5 +1 +2 +3 +4 +5
T O L P J M C X K M
20 15 12 16 10 13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 2 9 7
I C E B I G
-1 -2 -3 -1 -2 -3
H A B A G D
8 1 2 1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 3 8 1 9 18
T A B L E C H A I R
+1 +3 +5 +7+9 +1 +3 +5 +7+9
U D G S N D K F P A
21 4 7 19 14 4 11 6 16 27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : -------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే
L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే
4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - **స్పోర్ట్స్ ట్రైనీల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయుల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూస్యూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడిబిఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లిక్ కల్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటీషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటేగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం



కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్పించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభలు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) బి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఉత్తమ ఉద్యోగులు వీరే..

71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన జిల్లా అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మంగళవారం అవార్డులు అందజేశారు పోలీస్ పరేడ్ గౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో వీటిని అందజేశారు రాష్ట్ర స్థాయిలో నలుగురు, జిల్లాస్థాయిలో 32మంది అధికారులు ఉత్తమ సేవలందించినందుకు అవార్డులు అందుకున్నారు.

-ఖమ్మం, కలెక్టరేట్



మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి రాయపూడి వరలక్ష్మి



వోరగంటి రాము



అంగోతు మదన్



భూక్యా రాజశేఖర్



శ్రీనివాస్



సూర్యప్రకాశ్



కేవీఎంఏ మీనన్



రమణమూర్తి



గంగాధర్‌రావు



శాంతకుమారి



ఎస్కే ముజాహిద్



వి. కవిత



స్వర్ణ



ఎంఏ ముజీబ్



సౌజన్య



పి. వెంకటేశ్వర్లు



శ్రీలత



సత్యనారాయణ



ఎం. దీప



రామకృష్ణ



బానోతు వెంకటేశ్వర్లు



ఇజ్రాయిల్



ఎస్డీ ఇస్మాయిల్



మహేష్‌బాబు



శ్రీనివాసరావు



నాగపుల్లారావు



వెంకటరెడ్డి



ఎండీ అక్బర్‌అలీ



షేక్ హసన్‌పాషా



మురళీధర్‌రావు



ఏఎల్ఎన్ శాస్త్రి

భారీ జాతీయ పతాకాలతో విద్యార్థుల ప్రదర్శన



226 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ



జాతీయ నాయకుల వేషధారణలో ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులు

నేలకొండపల్లి: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తకొత్తూరులోని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్, సింగారెడ్డిపాలెంలోని ఎవర్‌గ్రీన్ ఉన్నత పాఠశాల విద్యార్థు లు భారీ జాతీయ పతాకాలు చేతపట్టి జాతీ య నాయకుల వేషధారణలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎవర్‌గ్రీన్ పాఠశాల విద్యార్థులు 226 అడుగుల భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శించగా, కొత్తూరులోని ఎస్ ఎఫ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100 అడుగుల జాతీయ పతాకంతో ప్రదర్శనని ర్వహించారు. ఎవర్‌గ్రీన్ హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శనను తహసీల్దార్ దొడ్డారపు సైదులు, ఎస్ఐ కొణతం సుమన్‌లు ప్రారంభిం చారు. ఎవర్‌గ్రీన్ పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ లు మరియా ప్రసాద్, ప్రగతి, ఎస్ఎఫ్ ఎస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వర్గీస్ పర్యవేక్షించారు.

శ్రీ చైతన్య స్కూల్‌లో 3వందల అడుగుల జాతీయ పతాకం ప్రదర్శన

ఖమ్మం ఎడ్యుకేషన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ చైతన్య ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం మూడువందల అడుగుల (100 మీటర్లు) పొడవు గల జాతీయ జెండాను ప్రదర్శించా రు. అతి పొడవైన పతాక ప్రదర్శన ఆకర్షణీ యంగా కన్పించింది. జాతీయ జెండాను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ఎగురవేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.



100 మీటర్ల జాతీయ పతాకంతో చైతన్య విద్యార్థుల ప్రదర్శన

జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ఖమ్మం లీగల్: ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్ మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. అమరుల ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సం దర్భంగా న్యాయవాదులకు నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఖమ్మం న్యాయవాది గుమ్మడి అనురాధ ఉస్మానియా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులైన సందర్భంగా అదనపు జిల్లా న్యాయమూర్తి ప్రేమలత సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెమ్మసాని పట్టాభి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాద సంఘ సభ్యులతోపాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

దేవస్థానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఈవో



జాతీయజెండాకు వందనం చేస్తున్న ఈవో

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీసీతారా మచంద్రస్వామి దేవస్థానం కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి కె.ప్రభాకర శ్రీనివాస్ 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ముందుగా కార్యాలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థానం సిబ్బంది స్వాగతం పలికారు అనంతరం ఎస్టీఎఫ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అర్చకులు జాతీయ జెండావద్ద పూజాకార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి జాతీయ జెండాను ఈవో ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో కీలక పాత్రపోషించిన మహనీయుల గురించి వివరించారు.

భద్రాద్రిలో జెండా పండుగ



మంత్రికి వెదురుతో తయారు చేసిన వస్తువును అందజేస్తున్న గిరిజన మహిళ



పోలీసుల గౌరవ వందనం



జెండా వందనం చేస్తున్న కమిషనర్



జెండాకు వందనం చేస్తున్న మంత్రి తుమ్మల



జెండా ఆవిష్కరణలో ప్రసంగం చేస్తున్న తుమ్మల



జెండాకు సెల్యూట్ చేస్తున్న తుమ్మల



నృత్యం చేస్తున్న చిన్నారులు



జెండాకు వందనం చేస్తున్న మంత్రి పద్మారావు

తిరంగా.. మురవంగా..

- మురిసిన మువ్వన్నెలు
- ఇరుజిల్లాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- ఖమ్మంలో తుమ్మల జెండా ఆవిష్కరణ.. భద్రాద్రిలో పద్మారావు
- 'ఉత్తమ' ఉద్యోగులకు పురస్కారాలు

మువ్వన్నెలు మురిశాయి. అమరుల స్ఫూర్తి.. యువజనుల ఆర్తి సాక్షిగా రెపరెపలాడాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలు అంబరాన్నంటాయి. ఖమ్మం జిల్లా పరేడ్‌గ్రౌండ్‌లో ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయజెండాను ఎగరేశారు. ఈసందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 'ఉత్తమ' ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.



భారతమాత వేషధారణలో విద్యార్థిని



జిమ్నాస్టిక్ చేస్తున్న విద్యార్థి

నృత్యం చేస్తున్న చిన్నారి



వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు



వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న మంత్రి



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి పద్మారావు



చిన్నారుల నృత్యాలు



విద్యార్థుల ప్రదర్శన



ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కలెక్టర్, కమిషనర్



వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేస్తున్న కమిషనర్




వ్యవసాయశాఖ శకటం



వైద్య ఆరోగ్యశాఖ శకటం



మిషన్ భగీరథ శకటం



వృక్షో రక్షతి రక్షితః శకటం



పోలీసులకు గౌరవ వందనం చేస్తున్న మంత్రి



స్వాతంత్ర్య సమరయోధులకు తుమ్మల సన్మానం



వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు



నృత్యం చేస్తున్న చిన్నారులు

20క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఏన్కూరు: మండల పరిధిలోని జన్నారం సమీపంలో సోమవారం అర్ధరాత్రి పోలీసులు రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కొణిజర్ల నుంచి జన్నారం మీదుగా ఏన్కూరు వైపు మినీవ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్నారు. ఎస్‌ఐ తోట నాగరాజు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ బియ్యం దొరికాయి. స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మంగళ వారం ఉదయం రెవెన్యూ అధికారుల సమక్షంలో సివిల్‌స ప్లయీస్ అధికారులకు బియ్యాన్ని అప్పగించారు.

సినిమాలు

- ఆదిత్య — నేనే రాజు నేనే మంత్రి
- వినోద — ఫిదా
- సుందర్‌మ్యాక్స్ — లై
- నర్తకి — లై
- తిరుమల — జయజానకినాయక
- కిన్నెరసాని — గౌతమ్‌నందా
- శ్రీనివాస — నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● ఇంద్ర

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● సూపర్ లగ్జరీ

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

ఆకట్టుకున్న దాండియా



నృత్యం చేస్తున్న యువతీయువకులు



ఉట్టి కొట్టిస్తున్న దృశ్యం



నృత్యం చేస్తున్న యువతులు

సాంస్కృతికం: శ్రీకృష్ణజన్మాష్టమి వేడుక ల్ని మంగళవారం నగరంలో ఘనంగా నిర్వ హించారు. నగరంలోని శ్రీకృష్ణ మందిర్‌లో ప్ర త్యేకంగా అభిషేకాలు, పూజలు జరిపారు. మ హిళలచే లక్ష తులసి పూజలు చేయించారు. ప్రత్యేకంగా నివేదనలు సమమర్పించారు. విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించి బహు మతుల్ని అందజేశారు. ఉట్లను కొట్టి ఆనందం వ్యక్తంచేశారు. మహిళలు, యువతీయువ కులు దాండియా నృత్యాం చేసి అందర్ని ఆక ట్టుకున్నారు. ఎన్నెస్పీ రోడ్డు కాలసాయిబాబా ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజలు జరిపి భక్తులకు అన్నదానం చేశారు. పంపింగ్‌వెల్ రోడ్డులోని వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. చిన్నారులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఖమ్మం కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిపారు. విచిత్ర వేషధారణ పోటీలు జరిపి కేంద్రం నిర్వాహకులు బ్రహ్మ కుమారి అరుణ బహుమతుల్ని అందించారు.

బుడతడి విన్యాసాలు

అదుర్స్

అభినందించిన మంత్రి తుమ్మల

స్పోర్ట్స్: స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జాతీయపతాక ఆవిష్కరణ కార్యక్రమంలో జిమ్నాస్టిక్స్ బుడతడి విన్యా సాలు అలరించాయి. జిమ్నాస్టిక్ హర్షిత్ చౌదరి ప్రదర్శించిన గాల్లో తేలాడే స్టంట్స్ ఆకట్టుకున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హర్షిత్‌ను ప్రత్యేకంగా పిలిచి అభినం దించి బహుమతిని ప్రదానంచేశారు.



విన్యాసాలు చేస్తున్న హర్షిత్ చౌదరి

● పనికి గుర్తింపు..

అధికారులు, కాంట్రాక్టర్‌ను సన్మానించిన మంత్రి



అధికారులను, కాంట్రాక్టరును సన్మానిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కలెక్టరేట్: 23.50 కిలోమీటర్ల కాలువ ఆధునికీకరణ పనులను 150 రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందించిన అధికారులకు మం త్రి కితాబునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం సాక్షిగా వారు పడిన కష్టానికి గుర్తింపుగా ఓ చిరుసత్కారంతో ప్రశంసిం చారు. ఇది మంత్రి పనితీరుకు నిదర్శనమం టూ పలువురు వ్యాఖ్యానించారు. కూసుమంచి మండలంలోని పాలేరు పాత కాలువ నిర్లక్ష్యా నికిగురైంది. ఈ విషయాన్ని పాలేరు ఉపఎన్ని కల్లో అక్కడి రైతులు మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లడంతో దాన్ని పునరుద్ధరించడానికి శ్రీకారం చుట్టారు. మంత్రి తుమ్మల ప్రభుత్వం నుంచి రూ 68కోట్ల నిధులు మంజూరు చేయించారు. 23.50 కిలోమీటర్ల కాలువకు పూర్తి స్థాయిలో సిమ్మెంట్ లైనింగ్ పనులను 150 రోజుల్లో పూర్తిచేశారు. ఫిబ్రవరి 16న నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పాతకాలువ ఆధునికీకరణ పనులను ప్రారంభించగా జూలై 15నాటికి అంటే 150 రోజుల్లో దీన్ని పూర్తిచేశారు. దీనికోసం అప్పటి ఎన్నెస్పీ ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు, డీఈ మన్మధరావు, ఏఈఈ రమేష్‌కుమార్ తో పాటు కాంట్రాక్టర్ మొగిలిశ్రీనివాసరెడ్డి అహో రాత్రులు శ్రమించి కాలువ ఆధునికీకరణ పనులను పూర్తిచేయించి రైతులకు అందచే శారు. గత శనివారం కాలువకు నీళ్లు విడు దల చేశారు. ఎన్నెస్పీ అధికారులు, కాంట్రా క్టరు సమన్వయంతో సకాలంలో పూర్తిచేసినం దుకు వారిని మంత్రి తుమ్మల అభినందిం చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేదికపై మంత్రి తుమ్మల అధికారులు మంగలపూడి వెంకటే శ్వర్లు, మన్మధరావు, రమేష్‌కుమార్‌తో పాటు కాంట్రాక్టరు మెగిలి శ్రీనివాసరెడ్డిని సత్కరిం చారు. మీకృషి మరువలేనిదంటూ ప్రతి ఒక్క రినీ మంత్రి అభినందించారు.

డీడబ్ల్యూవో వరలక్ష్మికి అంగన్‌వాడీల అభినందన



అభినందిస్తున్న అంగన్‌వాడీలు

కమాన్‌బజార్: స్త్రీ, శిశు, ది వ్యాంగుల, వయోవృద్ధుల శా ఖాధికారి రాయపూడి వరలక్ష్మి కి అంగన్‌వాడీలు అభినందన లు తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్ర మంలో మంత్రి తుమ్మల నాగే శ్వరరావు చేతులమీదుగా ఆమె రాష్ట్రస్థాయి అవార్డు అందుకు న్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అంగన్ వాడీలు పుష్పగుచ్ఛాలు అం దించి అభినందించారు. జిల్లా సంక్షేమ కార్యా లయ ప్రత్యేక అధికారి రోజాకు జిల్లాస్థాయి అవార్డు రావడంతో ఆమెను పలు వురు అభినందించారు. డీడ బ్ల్యూవోకి అభినందనలు తెలి పిన వారిలో డీసీపీవో విష్ణు వందన, సీడీపీవో కవిత, సూపర్‌వైజర్లు సామ్రాజ్యం, సునీత, కృష్ణవేణి, శ్రీలక్ష్మి, పుష్పలత, హబీబున్నీసా, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, విజయ లక్ష్మి, పారిజాతం, సునీత, కళ్యాణి ఉన్నారు.

తెలంగాణ గ్రానైట్ ట్రేడర్స్, మార్కర్స్ ఆధ్వర్యంలో...



జెండా ఆవిష్కరిస్తున్న కావేటి వేణు

మయూరిసెంటర్: స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా మంగళవారం రూరల్ మండ లంలో గ్రానైట్ ట్రేడర్స్, మార్కర్స్ అసోసియేష న్ ఆధ్వర్యంలో కావేటి వేణు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షుడు షేక్ జానీ, కుసుమ సురేష్, జనరల్ సెక్ర టరీ వెంపటి ఉపేందర్, జాయింట్ సెక్రటరీ కే. నవీన్‌కుమార్, కిషన్, ట్రెజరర్ షేక్ జహీర్, ఈసీ మెంబర్లు అఫ్జల్, రమేష్‌బాబు, నర్సింహా రావు, ఉప్పల్‌రెడ్డి, గిరి పాల్గొన్నారు.

పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు

టౌన్: పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి (పీఎస్ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని 4, 41వ డివిజన్లలో మంగళవారం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. 4వ డివిజన్‌లో కార్పొరేటర్ సలవాది వెంకయ్య ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి 300 మీటర్లమేర రహదారికి మరమ్మతులు చేపట్టారు. 41వ డివిజన్‌లో డ్రెయినేజీలో మురుగు తొలగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

మెరిసిన మువ్వన్నెలు..

నగరంలో రెపరెపలాడిన త్రివర్ణ పతకం ● వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు

నెట్‌వర్క్: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని నగరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.



వ్యవసాయ మార్కెట్‌లో..


టీఎన్జీవో కార్యాలయంలో


ఉపాధికల్పనాధికారి కార్యాలయంలో..


డీపీఆర్వో కార్యాలయంలో...


ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో


ఎంపీ క్యాంప్ ఆఫీస్‌లో


టీఆర్ఎస్ కార్యాలయంలో...


కాంగ్రెస్ కార్యాలయంలో...


జడ్పీ కార్యాలయంలో..


బీజేపీ కార్యాలయంలో..


పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో..


ఏసీపీ కార్యాలయంలో..


జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో..


కార్పొరేషన్ కార్యాలయంలో..


సర్దార్ పటేల్ స్టేడియంలో..


కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్‌లో..

ఆంధ్రజ్యోతి
బుధవారం 12 16 ఆగస్టు 2017
ఖమ్మం టౌన్

ఎమ్మార్ వేక్సిన్‌పై అవగాహన

పెనుబల్లి: మండలపరిధిలోని అడవి మల్లేల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అధికారు లు సిబ్బంది మంగళవారం లంకాసాగర్‌లోని స్థానిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా లంకాసాగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, పీహెచ్‌సీ సిబ్బంది గ్రామంలో ప్రదర్శన నిర్వహించి మీజిల్స్, రూబెల్లా వేక్సిన్‌పై పీహెచ్‌సీ వైద్యాధికారి శాంతారాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.


డీఈవో కార్యాలయంలో..


దేవాదాయశాఖ ఆధ్వర్యంలో


కేవీఎం స్కూల్‌లో...


శ్రీచైతన్య ఒలంపియాడ్ స్కూల్‌లో

ప్రైవేట్ పాఠశాలల్లో..

జాతీయ పతకావిష్కరణ చేసిన యాజమాన్యాలు

సాంస్కృతికం: నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో జాతీయ పతకాలను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.


గీతాంజలి పాఠశాలలో


హార్వెస్టు స్కూల్‌లో


జాన్సన్ కిడ్స్ స్కూల్‌లో...


న్యూరిడ్జ్ పాఠశాలలో...


బ్లూమింగ్‌మైండ్స్ పాఠశాలలో


రెజొనెన్స్ పాఠశాలలో


రఘునాథపాలెం ఎంపీడీవో కార్యాలయంలో..


బల్లేపల్లి డివిజన్ కార్యాలయంలో


కామేపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్


జాగృతి ఆధ్వర్యంలో...

తీర్థాల ఆలయ ఆవరణలో హరితహారం

ఖమ్మం రూరల్: మండల పరిధిలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఎల్అండ్టీ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శేఖర్, సర్పంచ్ కస్తూరమ్మ, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కూసుమంచిలో జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు



జాతీయనాయకుల వేషధారణలో చిన్నారులు


జెండా వందనం చేస్తున్న రూరల్ ఏసీపీ సురేష్కుమార్

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

వాడవాడన స్వాతంత్ర్య దినోత్సవం ● జెండా ఆవిష్కరించిన అధికారులు

కూసుమంచి: కూసుమంచి మండలంలో మంగళవారం 71వస్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో, కళాశాల్లో జెండాపండుగను ఎగురవేశారు. తహసీల్దార్ కృష్ణ, ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, ఎంపీడీవో విద్యాచందన ఎంఈవో రామాచారి, సీఐ కిరణ్కుమార్, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జెండాలను ప్రధానోపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల జాతీయనాయకుల వేషాధారణ ఆకట్టుకున్నాయి.

నేలకొండపల్లి: మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులు వివిధ సంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ సుమన్, ఏఎంసీ చైర్మన్ రమేష్, ఏవో నారాయణరావు, ఎంపీపీ కవితారాణి, మధుకాన్ షుగర్స్లో డబ్ల్యూటీడీ శ్రీనివాసరావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తమతమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల వేషాధారణ ఆకట్టుకుంది. కొత్త కొత్తూరులోని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్, సింగారెడ్డిపాలెంలోని ఎవర్గ్రీన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ పతాకాలు ప్రదర్శించారు.

తిరుమలాయపాలెం: మండలంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీపీ అశోక్, ఎంపీడీవో వెంకట పతిరాజు, కూసుమంచి సీఐ కిరణ్కుమార్ తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్లు జెండా పండుగల్లో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయాల్లో నాయకులు జెండా ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులు జాతీయ నాయకులు వేషాధారణలో ఆకట్టుకున్నారు.

ఖమ్మం రూరల్: ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహారావు జెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మేళ్లచెర్వు లలిత, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ సురేష్కుమార్ జెండా ఎగురవేశారు. రూరల్ పోలీస్స్టేషన్లో సీఐ తిరుపతిరెడ్డి జెండా ఎగురవేశారు.


తిరుమలాయపాలెంలో చిన్నారి


తిరుమలాయపాలెంలో..


పాలేరు నవోదయ విద్యాలయంలో..


నాయకన్గూడెంలో వాసవీక్లబ్ సభ్యులు


నేలకొండపల్లి ఏఎంసీ చైర్మన్ రమేష్


ఏదులాపురంలో సొసైటీ కార్యాలయంలో..


నేలకొండపల్లి తహసీల్దార్

ఎన్నెస్పీ అధికారులకు మంత్రి సత్కారం


శ్రీనివాసరెడ్డిని సత్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కూసుమంచి: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాగర్ అధికారులను, కాంట్రాక్టర్ను ఘనంగా సత్కరించారు. పాలేరు పాతకాల్వ ఆధునికీకరణ పనులను రు.70 కోట్లతో అతి తక్కువ కాలంలో 70 రోజులలో పూర్తిచేసినందుకు, పాలేరు రైతులకు తానిచ్చిన మాటప్రకారం అనుకున్న సమయానికి అందించి ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. ఇందుకుగాను సాగర్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ మన్మధరావు, ఏఈ రమేష్రెడ్డితో పాటు ఎమ్మెస్సార్ కన్స్ట్రక్షన్స్ అధినేత మొగిలి శ్రీనివాసరెడ్డిని స్వాతంత్ర్య వేడుకలలో మంత్రి తుమ్మల అభినందించి సత్కరించారు.

వనితా భక్తరామదాసు క్లబ్ ఆధ్వర్యంలో గోపూజ

నేలకొండపల్లి: వాసవీ వనితా భక్త రామదాసు, వాసవీ కపుల్స్ నేలకొండపల్లి ల సంయుక్త ఆధ్వర్యంలో గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో దోసపాటి కల్పన, కొత్తా కరుణ, చందోలు శ్రీలక్ష్మి, అయ్యప్ప శ్రీనివాసరావు, దోసపాటి చంద్రశేఖర్, గెల్లా జగన్మోహన్రావు, కొత్తా జనార్ధన్రావు, గెల్లా వెంకటరమణ గుప్తా, బోనగిరి యుగంధర్, దేవరశెట్టి లక్ష్మణరావు, అర్వపల్లి రామారావు, విజయ, నాగమణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థికి 'ఎన్ఆర్ఐ' నగదు పురస్కారం

కూసుమంచి: పది ఫలితాలలో 9.7జీపీతో కూసుమంచి మండలంలో ప్రథమస్థానం పొందిన హైస్కూలు విద్యార్థి వడిత్య విజయ్కు జర్మనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న తిరుమలాయపాలెం మండలం హసానాబాద్కు చెందిన పసలాది నర్సయ్య రు.ఐదువేల నగదు పురస్కారాన్ని అందజేశారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రయోజకుడినైనందున ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ కల్పించేందుకు కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో తొమ్మిదిమందికి, ఒక్కొక్కరికి రు.ఐదువేల చొప్పున అందిస్తున్నట్లు నర్సయ్య తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని ప్రభుత్వ సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కోరమండల్ పురుగుమందుల కంపెనీ ఆధ్వర్యంలో ఫుట్బాల్ ఆటను ప్రోత్సమించేందుకు ఫుట్బాల్ గోల్ పోస్టుల నిమిత్తం రు.10వేలును వైసీపీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్ చేతులమీదుగా విరాళంగా అందించారు. చదువులో విశేష ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నిఘంటువులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మినారాయణ, గ్రామసర్పంచ్ వెంకటమ్మ, నాయకులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


నగదు పురస్కారం అందిస్తున్న ఎన్ఆర్ఐ నర్సయ్య